జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 24 ఏప్రిల్ 2026 | సంపుటి : 16 | సంచిక : 270 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఝూల్ మురీ ఘాటు
# టీఎంసీకి తగిలింది




- మే 4న స్వీట్లు పంచుతాం: మోదీ
- బంగాల్‌లో బీజేపీ విజయం సాధిస్తుందని ప్రధాని మోదీ ధీమా
- టీఎంసీ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, మహా జంగిల్ రాజ్‌ను ప్రోత్సహిస్తోందని ఆరోపణలు
- ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవదు: మోదీ జోస్యం

## హార్ముజ్‌లో మందుపాతరలు అమర్చే నౌకల్ని పేల్చేయండి

- సిబ్బందిని చంపండి.. ట్రంప్ ఆదేశం
- మా మైన్ స్వీపర్స్ హార్ముజ్‌లోని మైన్స్ తొలగిస్తున్నారు
- ఈ పని మూడురెట్లు వేగంతో కొనసాగుతుంది'
- హార్ముజ్ వద్ద అమర్చిన మైన్స్‌ను తొలగించే ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోందని స్పష్టం



## మేధావుల అభిప్రాయాలను గౌరవిస్తాం



- వాట్సప్ యూనివర్సిటీ సమాచారం తీసుకోం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు
- మహిళలకు ఆలయ ప్రవేశం కల్పిస్తూ సుప్రీం కోర్టు తీర్పు



## ట్రంప్ రిపోర్ట్‌ను చూశాం దాన్ని అక్కడే వదిలేస్తున్నాం

- భారత్‌ను కించపరిచే వీడియో రిపోర్ట్‌పై కేంద్రం రియాక్షన్
- అమెరికాతో సమతూకమైన, ఉమ్మడి ప్రయోజనకర ట్రేడ్ డీల్
- ఇరుదేశాల ఆందోళనలు, ప్రాధాన్యాలపై చర్చ
- విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్

## ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు
# తీసుకోవద్దు



- ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదు
- సమస్యలు పరిష్కరించేందుకు తామ చిత్తశుద్ధితో ఉన్నాం
- ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన కేబినెట్ భేటీలో మాట్లాడారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు తాము చిత్తశుద్ధితో ఉన్నామని.. ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. శుక్రవారం కార్మిక సంఘాలతో చర్చించాలని మంత్రులకు సీఎం సూచించారు. ఈక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు.. కార్మిక సంఘాలతో సమావేశం కానున్నారు. మరోవైపు.. ఈయూ ఆఫీసులో ఆర్టీసీ జేఏసీ అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ వెంకన్న, వైస్ ఛైర్మన్ థామస్‌రెడ్డి తదుపరి కార్యాచరణ ప్రకటించారు. ఈ నెల 24న అన్ని డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల మౌన ప్రదర్శన, - మిగతా3లో



## ఉరుములతో కూడిన వర్షం

- మండుటెండ నుంచి ఒక్కసారిగా ఉపశమనం
- హైదరాబాద్‌లో ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం
- నాగారంలో ఉరుములతో కూడిన వర్షం
- కాప్రా, ఏఎస్‌రావు నగర్, ఈసీఐఎల్ వర్షం
- రాష్ట్రంలో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం



## భారతీయులకు బిగ్ రిలీఫ్ ఇచ్చిన ఫ్రాన్స్

- ఇండియన్స్‌కు ట్రాన్సిట్ వీసా ఎత్తివేత
- ఇండియన్స్‌కు గుడ్ న్యూస్ చెప్పిన ఫ్రాన్స్
- ఇక నుంచి ఫ్రాన్స్ ప్రధాన భూభాగం గుండా ప్రయాణించే భారత పౌరులకు ఎయిర్‌పోర్ట్ ట్రాన్సిట్ వీసా అవసరం లేదు
- ఇండియాలోని ఫ్రాన్స్ రాయబార కార్యాలయం వెల్లడి


## రెండో రోజూ ఆర్టీసీ కార్మికుల సమ్మె

- నిర్మానుష్యంగా ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లు
- కార్మికులు విధులకు దూరంగా ఉండటంతో డిపోలకే పరిమితమైన బస్సులు
- సమస్యల పరిష్కారం, డిమాండ్ల సాధనకు సమ్మె చేపట్టిన ఆర్టీసీ జేఏసీ
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేక ఆటోలు, క్యాబ్‌లను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు
- ప్రయాణ ధరలు పెంచుతున్న ప్రైవేటు వాహనాలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజూ ఆర్టీసీ కార్మికులు సమ్మెను కొనసాగిస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం, డిమాండ్ల సాధన కోసం బుధవారం నుంచి ఆర్టీసీ జేఏసీ సమ్మె చేపట్టింది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు విధులకు దూరంగా ఉండటంతో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. జిల్లాల్లో పలు ప్రాంతాల్లో బస్సులు పాక్షికంగా నడుస్తున్నప్పటికీ ఇబ్బందులు తప్పడం లేదు. ఆర్టీసీ యాజమాన్యం కొన్ని జిల్లాల్లో పలు ప్రాంతాల్లో అద్దె బస్సులను రోడ్డెక్కించినా, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఎలక్ట్రిక్ బస్సులు, ప్రైవేటు బస్సులను ఆర్టీసీ అధికారులు ఔట్ సోర్సింగ్ సిబ్బందితో నడిపిస్తున్నారు. - మిగతా3లో



## ఉత్తరాఖండ్‌లోని ఘోర ప్రమాదం

- 300మీటర్ల లోతైన లోయలో పడిన వాహనం
- 8 మంది మృతి
- వాహనంలో 10 మంది ఉన్నట్లు సమాచారం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం పుష్కర్ సింగ్ ధామీ

## త్వరలో నూతన
# విద్యా విధానం

- కొత్త కోర్సులు
- ఒకే ప్రాంగణంలో ప్రీ ప్రైమరీ టు ఇంటర్
- వచ్చే విద్యా సంవత్సరంలో ఎన్నో మార్పులు, చేర్పులు!
- పాఠశాల విద్యార్థులకు పాలు, అల్పాహారం
- జూన్ నాటికి 9 వేల పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం
- ప్రీప్రైమరీ నుంచి ఇంటర్ వరకు ఒకే ప్రాంగణంలో విద్య
- 12 ఏళ్ల తర్వాత సిలబస్ మార్పు

హైదరాబాద్

తెలంగాణలో విద్యార్థుల పురోభివృద్ధే లక్ష్యంగా ప్రీ ప్రైమరీ నుంచి పీజీ వరకు, రానున్న విద్యా సంవత్సరం (2026-27)లో వినూత్న సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. త్వరలో తెలంగాణ విద్యా విధానాన్ని ఖరారు చేయనుంది. ఫలితంగా జూన్-జులై నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరంలో అనేక మార్పులు, చేర్పులు చోటుచేసుకోనున్నాయి. స్కూల్, ఇంటర్, కాలేజీ, సాంకేతిక విద్యాశాఖలతో పాటు రాష్ట్ర ఉన్నత విద్యామండలి గతంలో ఎన్నడూ లేనంతగా సంస్కరణలను అమలు - మిగతా3లో

# ఝూల్ మురీ ఘాటు టీఎంసీకి తగిలింది

బంగాల్‌లో రెండో దశ ఎన్నికల వేళ అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను ఇటీవల ఝూల్ మురీ తిన్నానని అయితే ఆ ఘాటు మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, మహా జంగిల్ రాజ్?ను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. బంగాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నదియా జిల్లా కృష్ణానగర్‌లో జరిగిన బహిరంగసభలో పాల్గొన్న ప్రధాని, టీఎంసీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బంగాల్?లో బీజేపీ విజయం సాధిస్తుందని, మే 4న స్వీట్లు పంచుతామని అన్నారు.

"మీరు శాయశక్తులా కృషి చేసి బంగాల్‌లో దీజీూ-చీణూ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బంగాల్‌లో దీజీూ విజయ సంబరాలు జరుగుతాయి. స్వీట్లతో పాటు ఝూల్‌మురిని కూడా పంపిణీ చేస్తారు. ఈ ఝూల్‌మురి కొందరికి భారీ షాక్ కూడా ఇచ్చింది. నేను ఝూల్‌మురి తిన్నాను, కానీ ఆ 'ఝూల్' (ఘాటు) టీఎంసీకి తగిలింది. పదిహేనేళ్ల క్రితం ప్రజలు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా నిలిచారు. ఈ రోజు వారంతా టీఎంసీ 'జంగిల్ రాజ్'కు వ్యతిరేకంగా నిలబడుతున్నారు. అణచివేతకు పాల్పడేవారు, అవినీతిపరులు తప్పక జవాబుదారీగా ఉంటారు. 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' (అందరితో కలిసి, అందరి వికాసం) మా మంత్రం. కానీ టీఎంసీ మాత్రం 'ఘుస్‌పైథియోం కా సాత్, ఘుస్‌పైథియోం కా వికాస్' (చొరబాటుదారులతో కలిసి, చొరబాటుదారుల వికాసం) అనే సిద్ధాంతాన్ని నమ్ముతుంది. వారు చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తారు. మే 4 తర్వాత బంగాల్‌లో సుపరిపాలన అమలులోకి వస్తుంది."

**ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా**



**తెరవదు: మోదీ జోస్యం**

బంగాల్‌లో ఈసారి బీజేపీ సర్కార్ అధికారం చేపట్టడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తంచేశారు. ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవబోదని జోస్యం చెప్పారు. చొరబాటుదారులకు మద్దతిస్తున్న టీఎంసీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. బీజేపీ అధికారం చేపట్టాక జ.ూూ.ూ.కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుందన్నారు. శరణార్థులందరికీ భారత పౌరుల మాదిరిగా పౌరసత్వ పత్రాలు మంజూరు చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మతువా, నమశూద్ర వర్గాలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు.

"మతువా, నమశూద్ర, శరణార్థి కుటుంబాలు టీఎంసీకి భయపడాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడానికి నేను వచ్చాను. ఎవరూ మీకు హాని కలిగించలేరు. ఆశ్రయం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ మోదీ అండగా నిలుస్తారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జూూూ కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియ వేగవంతం చేస్తాం. ప్రతి భారతీయ పౌరుడికి లభించే ప్రతి హక్కు, ప్రయోజనం మీకు కూడా లభిస్తుంది. ఇదే మోదీ ఇస్తున్న హామీ. మోదీ ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో లోకల్‌ను వోకల్‌గా, వోకల్‌ను గ్లోబల్‌గా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే టీఎంసీ ప్రభుత్వం మొత్తం బంగాల్‌లో ఈ 15ఏళ్లలో ఒకే పనిచేసింది. ఒక జిల్లా, ఒక సిండికేట్. ఈ సిండికేట్‌ను వ్యాపారులు ఏర్పాటుచేస్తారు. ఈ సిండికేట్ ద్వారా బంగాల్‌ను లూటీ చేస్తారు." అని ప్రధాని మోదీ అన్నారు.

అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో భారీగా ఓటు వేసినందుకు బంగాల్ ప్రజలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇప్పటివరకు నమోదైన ఓట్ల గణాంకాలు మార్పు కోసం లభించిన అఖండమైన తీర్పునకు సూచిక అని పేర్కొన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో ఓటు వేయడానికి వచ్చినప్పుడల్లా బీజేపీ నిర్ణయాత్మక విజయాలు సాధించిందని ఆయన చెప్పారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించినందుకు ఎన్నికల సంఘాన్ని కూడా ప్రశంసించారు. "ఈరోజు బంగాల్‌లో మొదటి దశ పోలింగ్ జరుగుతోంది. తమిళనాడులో కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఓటర్లందరికీ నా శుభాకాంక్షలు. ఈసారి ప్రతి ఒక్కరూ కొత్త ఓటింగ్ రికార్డులు సృష్టించాలని నేను కోరుతున్నాను. గత 50 ఏళ్లలో హింసను తక్కువ స్థాయికి పరిమితం చేసిన మొదటి ఎన్నిక ఇదేనని నేను చెప్పాలనుకుంటున్నాను. లేకపోతే, ప్రతి వారం ఎవరో ఒకరిని ఉరితీసేవారు, అది ఆత్మహత్య అని చెప్పుకునేవారు. ఒకరకమైన గూండాల పాలన ఉండేది. మరోసారి ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టినందుకు ఎన్నికల సంఘానికి నేను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను." అని ప్రధాని మోదీ అన్నారు.

# ట్రంప్ రీపోస్ట్‌ను చూశాం.. దాన్ని అక్కడే వదిలేస్తున్నాం

భారత్, చైనాలను కించపరిచే వ్యాఖ్యలతో కూడిన ఒక వీడియోను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో రీపోస్ట్ చేసిన అంశంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఆ అంశంతో కూడిన కొన్ని వార్తా నివేదికలను చూశామని, దాన్ని అక్కడే వదిలేస్తున్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఈ అంశంపై మరింత వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు. గురువారం రోజు దిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రణధీర్ జైస్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఆయన కీలక ప్రకటన చేశారు. ఇరుదేశాలకు ఉమ్మడి ప్రయోజనాన్ని అందించే సమతూకమైన ట్రేడ్ డీల్‌ను కుదుర్చుకునే దిశగా చర్చలు జరుపుతున్నామని వెల్లడించారు. భారత్ – అమెరికా ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాల్లోనూ స్థిరమైన పురోగతి జరుగుతోందని రణధీర్ జైస్వాల్ తెలిపారు. సమగ్ర వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ప్రస్తుతం ఇరుపక్షాలు చర్చలు జరుపుతున్నాయని ఆయన చెప్పారు.

**ఇరుదేశాల ఆందోళనలు, ప్రాధాన్యాలపై చర్చ**

"భారత్ – అమెరికా మధ్య సంప్రదింపులు నిర్మాణాత్మకంగా జరుగుతున్నాయి. ఇరుదేశాలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలకు పరిష్కారాలను వెతకడంపై భారత్, అమెరికా ప్రతినిధులు ఫోకస్ పెట్టారు. రెండు దేశాలకు చెందిన ప్రాధాన్య రంగాలు సైతం ఈ చర్చల్లో ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ఇక ఇద్దట సమయంలో ఆర్థిక సహకారాన్ని పెంచుకోవడంపైనా దృష్టి పెట్టాం. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని గణనీయంగా పెంచుకోవాలనే



పెద్ద సంకల్పంతో ఈ చర్చలు జరుగుతున్నాయి. ఇరుదేశాలు 2030 నాటికి రూ.47 లక్షల కోట్ల (500 బిలియన్ డాలర్ల) ద్వైపాక్షిక వాణిజ్యం చేయాలనే లక్ష్యంతో ఉన్నాయి. ఇంతకుముందు భారత్ – అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర ఒప్పందంలోనూ దీని ప్రస్తావన ఉంది" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

**ఒప్పందం ఖరారు ప్రక్రియ తుదిదశకు**

వాణిజ్య ఒప్పందంపై ఏప్రిల్ 20 నుంచి 22 వరకు వాషింగ్టన్ డీసీ వేదికగా భారత్, అమెరికా ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ చర్చలతో ముడిపడిన అంశాలపై అమెరికా సీనియర్ అధికారి ఒకరు మంగళవారం(ఏప్రిల్ 21న) కీలక ప్రకటన చేశారు. వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకునే దిశగా భారత్, అమెరికాలు పురోగతిని సాధించాయని ఆయన వెల్లడించారు. ఇరుదేశాల ప్రతినిధులు సానుకూల వాతావరణంలో, ఫలవంతంగా చర్చలు జరుపుతున్నారని తెలిపారు. ఈ చర్చల వివరాలు తెలిసిన మరో అమెరికన్ అధికారి మాట్లాడుతూ, వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చాలా కీలకమైన సమస్యలు ఇప్పటికే పరిష్కారమయ్యాయని చెప్పారు. ఇరుపక్షాలు ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు దగ్గరలో ఉన్నాయన్నారు. ఒప్పందం ఖరారు ప్రక్రియ చాలా వరకు పూర్తయిందని, అసంపూర్తిగా మిగిలిన అంశాలేవీ పెద్దగా లేవని పేర్కొన్నారు. మిగిలిపోయిన అంశాలపై భారత్ – అమెరికా మధ్య తదుపరి దశల్లో జరగనున్న చర్చల్లో ప్రస్తావన వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**ట్రంప్ రీపోస్ట్ చేసిన వీడియోలో ఏముంది ?**

అమెరికాలోని భారతీయులు, చైనీయుల పిల్లలకు జన్మతహ అమెరికన్ పౌరసత్వం లభిస్తుండటంపై ప్రముఖ రేడియో హోస్ట్ మైఖేల్ సావేజ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వీడియోను ట్రూత్ సోషల్‌లో ప్రెసిడెంట్ ట్రంప్ రీపోస్ట్ చేశారు. భారతీయులు, చైనీయులు అమెరికా న్యాయ వ్యవస్థలోని లొసుగులను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇందులో భాగంగానే మహిళలను 9వ నెల గర్భంతో ఉన్న టైంలో అమెరికాకు తీసుకొస్తున్నారని మైఖేల్ సావేజ్ విమర్శించారు. న్యాయపరమైన ఈ లొసుగు వల్లే భారత్, చైనా లేదా ఈ భూమ్మీద ఉన్న మరేదైనా నరకప్రాయమైన ప్రదేశం నుంచి జనాలంతా కుటుంబాలను అమెరికాకు తీసుకొస్తున్నారని చెప్పారు. ఈ వ్యాఖ్యల వీడియోను అమెరికా ప్రెసిడెంట్ హోదాలో ఉన్న ట్రంప్ రీపోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది.


# ఉత్తరాఖండ్‌లోని ఘోర ప్రమాదం

ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది చంబా–కోటి రహదారిపై ప్రయాణిస్తున్న ఓ వాహనం నియంత్రణ కోల్పోయి సుమారు 300 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది మృతిచెందగా పలువురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో వాహనంలో 10 మంది ఉన్నట్లు తెలుస్తోంది. వాహనంలోని వారు హరిద్వార్‌లో ఒక అంత్యక్రియల కార్యక్రమాన్ని ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. క్షతగాత్రులను స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలిలో ాణ=ఖీ బృందం సహాయకచర్యలు చేపట్టింది. ఈ దుర్ఘటనపై స్పందించిన సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు.

"ప్రమాదం జరిగిన వాహనంలో మొత్తం 10 మంది ప్రయాణికులు ఉన్నారు. హరిద్వార్ నుంచి తిరిగి వస్తుండగా మధ్యాహ్నం సుమారు 3:00 గంటల సమయంలో ఆ బృందం అగ్రాఖల్ సమీపంలో భోజనం కోసం ఆగారు. ఆ తర్వాత చంబా–కోటి రహదారిపై ఉన్న నైల్ గ్రామం వద్ద ఆ వాహనం ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది మరణించగా, ఇద్దరు గాయపడ్డారు. బాధితులందరూ ఘన్సాలిలోని నైల్‌చామికి చెందినవారే. గాయపడిన ఇద్దరినీ జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. మరణించినవారికి సంబంధించిన పోస్ట్‌మార్టం ప్రక్రియలు ప్రస్తుతం జరుగుతున్నాయి."

"ప్రమాద సమాచారం అందిన వెంటనే ఒక వైద్య బృందాన్ని పంపాము. ఆ తర్వాత గాయపడిన ఇద్దరు వ్యక్తులు '108' అంబులెన్స్ సేవ ద్వారా ఆసుపత్రికి చేరుకున్నారు. వారికి వెంటనే చికిత్సను అందించాం. క్షతగాత్రులకు వైద్య సేవలు అందించేందుకు నిపుణులను అందుబాటులో ఉన్నారు. ప్రస్తుతం క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఎక్స్–రేలు, అవసరమైన రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి సమగ్ర చికిత్స అందిస్తున్నాం" అని జిల్లా ఆసుపత్రి ముఖ్య వైద్య పర్యవేక్షకుడు డాక్టర్ అమిత్ రాయ్ అన్నారు.

**సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి**



మరోవైపు చంబా వద్ద జరిగిన దుర్ఘటనపై సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు. "చంబా ప్రాంతంలో నైల్–కోటి కాలనీ రహదారిపై జరిగిన వాహన ప్రమాదం అత్యంత బాధాకరం. ఈ ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను. గాయపడిన వారికి సరైన వైద్య చికిత్స అందించాలని చూడాలని అధికారులను ఆదేశించాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను." అని సీఎం పుష్కర్? సింగ్ దామీ అన్నారు.

**లోయలో పడ్డ బస్సు– 15మంది మృతి– పలువురికి గాయాలు**

అంతకుముందు సోమవారం జమ్ముకశ్మీర్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఉధమ్ జిల్లాలో ఉదయం ప్రయాణికుల బస్సు లోయలోపడి 15 మంది మృతి చెందగా, అనేక మంది గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, రామ్‌నగర్ గ్రామం నుంచి ఉధమ్‌పూర్‌కు వెళ్తుండగా బస్సు ప్రమాదం జరిగింది. ఉదయం 10 గంటల సమయంలో కాగోర్ట్ గ్రామం సమీపంలో ఉన్న ఒక ప్రమాదకరమైన మలుపు వద్ద కొండపై నుంచి బస్సు లోయలో పడిపోయింది. వెంటనే సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించగా, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## భారతీయులకు బిగ్ రిలీఫ్ ఇచ్చిన ఫ్రాన్స్



భారతీయులకు ఫ్రాన్స్ గుడ్‌న్యూస్ చెప్పింది. భారత పౌరులకు విమానాశ్రయ ట్రాన్సిట్ వీసా అవసరాన్ని ఫ్రాన్స్ ఎత్తివేసింది. ఈ ఏడాది ఆరంభంలో భారత పర్యటన సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఇచ్చిన హామీకి అనుగుణంగా ఈ నిర్ణయం వెలువడింది. భారత్‌లోని ఫ్రాన్స్ రాయబార కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. "2026 ఏప్రిల్ 10 నుంచి సాధారణ పాస్‌పోర్ట్ కలిగిన భారతీయ పౌరులు ఫ్రాన్స్ భూభాగంలోని విమానాశ్రయాల అంతర్జాతీయ జోన్ గుండా ప్రయాణించేటప్పుడు ఇకపై విమానాశ్రయ ట్రాన్సిట్ వీసా కలిగి ఉండాల్సిన అవసరం లేదు. మూడో దేశానికి వెళ్లే మార్గంలో ఫ్రాన్స్ విమానాశ్రయంలో లేఓవర్ సమయంలో అంతర్జాతీయ జోన్‌లో ఉండే ప్రయాణికులకు ఈ చర్య వర్తిస్తుంది." అని ఇండియాలోని ఫ్రాన్స్ ఎంబసీ ప్రకటనలో పేర్కొంది. ఈ నిర్ణయంతో ఫ్రాన్స్ మీదుగా ఇతర దేశాలకు ప్రయాణించే భారతీయులకు ఊరట లభించనుంది. సమయం, ఖర్చు కూడా తగ్గుతుంది.

**ఫ్రాన్స్ నిర్ణయాన్ని స్వాగతించిన భారత్**

అయితే ఫ్రాన్స్ విమానాశ్రయాల గుండా ప్రయాణించే భారత పౌరులకు వీసా రహిత రవాణా సౌకర్యాన్ని అమలులోకి తీసుకురావడాన్ని భారత్ స్వాగతించింది. ఈ ఏడాది ఆరంభంలో ముంబయిలో ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌ల మధ్య జరిగిన సమావేశంలో భారత పాస్‌పోర్ట్ హోల్డర్లకు ట్రాన్సిట్ వీసా అవసరాన్ని తొలగించే విషయం చర్చకు వచ్చినట్లు తెలిపింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ఇప్పుడు ఈ ఒప్పందాన్ని అమల్లోకి తెచ్చిందని పేర్కొంది. విమాన మార్గంలో ఫ్రాన్స్ ప్రధాన భూభాగం గుండా ప్రయాణించే భారత పౌరులకు ఇకపై ట్రాన్సిట్ వీసా అవసరం ఉండదని స్పష్టం చేసింది. ఈ మేరకు వీక్లీ ప్రెస్ బ్రీఫింగ్‌లో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వ్యాఖ్యానించారు.

**'ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుంది'**

ట్రాన్సిట్ వీసా విషయంలో ఫ్రాన్స్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, ఫ్రాన్స్‌ల మధ్య ఉన్న శాశ్వత భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తుందని రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయం ప్రజల సులభతర రాకపోకలకు మరింత సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ప్రారంభంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన చర్చలకు అనుగుణంగానే ఈ నిర్ణయం వెలువడిందని పేర్కొన్నారు. కొత్త నిబంధన ప్రకారం, సాధారణ పాస్‌పోర్ట్ ఉన్న భారతీయ పౌరులు ఫ్రాన్స్‌లోని విమానాశ్రయాల్లో వేచి ఉండి, అక్కడి నుంచి మూడో దేశానికి వెళ్లేందుకు ట్రాన్సిట్ వీసా అవసరం లేదు. అయితే ప్రయాణికులు విమానాశ్రయంలోని అంతర్జాతీయ జోన్ దాటి బయటకు వెళ్లకూడదు. కేవలం లే ఓవర్ సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో ఉండే వారికి మాత్రమే ఈ సౌలభ్యం వర్తిస్తుంది. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత పర్యటన సందర్భంగా ఇండియన్స్‌కు ప్రయాణ నిబంధనలు సులభతరం చేస్తామని ప్రకటించారు. ఆ దిశగా తాజాగా నిర్ణయం తీసుకున్నారు.

ఇటీవల కాలంలో భారత్, ఫ్రాన్స్ మధ్య సంబంధాలు మరింత మెరుగుపడ్డాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ ఈ ఏడాది ప్రారంభంలో భారత్‌లో పర్యటించారు. ముంబయిలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. పలు అంశాలపై ఇరు దేశాధినేతలు చర్చలు జరిపారు. ఈ క్రమంలో భారతీయ ప్రయాణికులకు ఊరట కల్పించే ట్రాన్సిట్ వీసా నిబంధనల్లో మార్పులకు మేక్రాన్ అంగీకారం తెలిపారు. అలాగే, దిల్లీలో జరిగిన ఏఐ శిఖరాగ్ర సమావేశంలోనూ భారత్‌పై మేక్రాన్ ప్రశంసల వర్షం కురిపించారు. భారత్‌లో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేథల పురోగతిని ప్రశంసించారు. 140 కోట్ల ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీని తీసుకువచ్చిందని తెలిపారు. పదేళ్ల క్రితం ముంబయిలోని ఒక చిల్లర దుకాణదారుడు బ్యాంకు ఖాతా తెరవలేకపోయాడని, ఇప్పుడు అదే వ్యక్తి, తన ఫోన్‌లో డిజిటల్ చెల్లింపులను చేస్తున్నాడని అన్నారు.

## హోర్ముజ్‌లో మందుపాతరలు అమర్చే నౌకల్ని పేల్చేయండి..

హోర్ముజ్ జలసంధి పరిధిలో మందుపాతరలు అమర్చేందుకు ప్రయత్నించే ఏ నౌకనైనా పేల్చేయాలి అని అమెరికన్ నేవీని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. అంతేకాదు.. ఆ నౌకలోని సిబ్బందిని సైతం అంతం చేయాలని సూచించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్ ద్వారా గురువారం ఈ అంశంపై ప్రకటన చేశారు. హోర్ముజ్ జలసంధి పరిధిలో, సముద్రంలో ఇరాన్ భారీ స్థాయిలో మందుపాతరలు అమర్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. "హోర్ముజ్ జలసంధి వద్ద సముద్రం లోపల మందుపాతరలు అమర్చేందుకు ప్రయత్నించే ఏ నౌకనైనా, చిన్న బోటు అయినా.. పేల్చేయాలని అమెరికన్ నేవీని ఆదేశించా. అందులోని సిబ్బందిని కాల్చి చంపమన్నా. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదు. అంతేకాదు.. మా మైన్ స్వీపర్స్ హోర్ముజ్‌లోని మైన్స్ తొలగిస్తున్నారు. ఈ పని మూడురెట్లు వేగంతో కొనసాగుతుంది" అంటూ ట్రంప్ ప్రకటించారు. హోర్ముజ్ వద్ద అమర్చిన మైన్స్‌ను తొలగించే ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్–అమెరికా మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోంది. అయితే, చర్చల విషయంలో మాత్రం స్పష్టత రావడం లేదు. చర్చలకు అమెరికా సిద్ధంగానే ఉన్నప్పటికీ.. ఇరాన్ మాత్రం అమెరికా డిమాండ్లను అంగీకరించడం లేదు. శుక్రవారమే చర్చలు జరుగుతాయని ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఇరాన్ ఈ విషయంలో ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు.

## మేధావుల అభిప్రాయాలను గౌరవిస్తాం

శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళల పట్ల వివక్ష కేసులో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. మేధావులు, న్యాయకోవిదులు ప్రముఖుల అభిప్రాయాలను గౌరవిస్తామని, అంతే కానీ వాట్సప్ యూనివర్సిటీ ప్రచారాన్ని మాత్రం అంగీకరించలేమని వెల్లడించింది. గురువారం మరోసారి విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఈ ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్? ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్, జస్టిస్? ప్రసన్న బి. వరలే, జస్టిస్? ఆర్. మహాదేవన్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి సభ్యులుగా ఉన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా కాంగ్రెస్ నాయకుడు శశి థరూర్ రాసిన ఒక వ్యాసాన్ని దావూదీ బోహ్రా సమాజం తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ ప్రస్తావించారు. మతపరమైన విషయాల్లో న్యాయవ్యవస్థ పాటించాల్సిన సంయమనం గురించి కాంగ్రెస్ నాయకుడి వ్యాసం చర్చించిందని ధర్మాసనానికి తెలిపారు. దీనిని వివరిస్తూ జ్ఞానంతో కూడిన వివరణ ఎక్కడి నుంచి వచ్చినా దానిని స్వాగతించాలని సుప్రీం కోర్టులో వాదించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం "మేం ఆ అభిప్రాయాలను గౌరవిస్తాం కానీ అవన్నీ వ్యక్తిగతమైనవాటిగానే పరిగణిస్తాం. ఇవన్నీ న్యాయపరమైన నిర్ణయాలపై ఎలాంటి ప్రభావం చూపవు" అని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే స్పందించిన జస్టిస్ బీవీ నాగరత్న వాట్సప్ యూనివర్సిటీ నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రం అంగీకరించలేమని చమత్కరించారు. అయితే, ఏ విశ్వవిద్యాలయం మంచిది, చెడ్డది అని చర్చించే విషయాల్లో తాను లేనని, అది ఈ చర్చకు నిజంగా అప్రధానమైనదని న్యాయవాది కౌల్ అన్నారు. జ్ఞానం, సమాచారం ఏ మూలం నుంచి వచ్చినా, ఏ దేశం నుంచి వచ్చినా, ఏ విశ్వవిద్యాలయం నుంచి వచ్చినా దానిని స్వాగతించాలని చెప్పారు.

# త్వరలో నూతన విద్యా విధానం

-మొదటిపేజీ తరువాయి

చేసేందుకు పోటీపడుతోంది. విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే ఉండటం, పలుమార్లు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అడుగులు వేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలని సీఎం సూచిస్తుండటంతో అధికారులు సైతం ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్ర విద్యార్థులకు ఇది నవశకమని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు.

**సౌకర్యాలెన్నెన్నో**

పాఠశాల విద్యార్థులకు పాలు, అల్పాహారం (బ్రేక్–ఫాస్ట్) అందిస్తామని, 3 వేల ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీని అందుబాటులోకి తీసుకొస్తామని బడ్జెట్‌లోనే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా విద్యార్థులకు టైలు, షూస్, సాక్సులు ఇచ్చేందుకు పచ్చజెండా ఊపింది. జూన్? నాటికి 9 వేల పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించనున్నారు. క్యూర్ పరిధిలో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు ఒకే ప్రాంగణంలో విద్యను అందించేలా త్వరలోనే 28 చోట్ల వీటిని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో 100 తెలంగాణ పబ్లిక్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే కొద్దిరోజుల్లోనే గజ్వేల్ నియోజకవర్గంలో ఒకదానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

**12 ఏళ్ల తర్వాత**

ఇంటర్మీడియట్ సైన్స్ సబ్జెక్ట్ సిలబస్‌ను 12 సంవత్సరాల తర్వాత మార్చనున్నారు. దీంతో విద్యార్థులపై 20 నుంచి 30 శాతం సిలబస్ భారం తగ్గనుంది. దీనితో పాట ఎకౌంటెన్సీ ప్రధాన సబ్జెక్టుగా ఎకనామిక్స్, కామర్స్‌తో ఏఈసీ అనే కొత్త కోర్సు ఈ ఏడాది నుంచే అందుబాటులోకి రానుంది. ఇకపై మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్? నిర్వహిస్తారు. ఇంటర్ విద్యార్థులకు ఇకపై అల్పాహారం, మధ్యాహ్న భోజనం కూడా లభించనుంది.

సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లుగా పాలిటెక్నిక్ కళాశాలలు : పాలిటెక్నిక్ సిలబస్‌ను రెండు సంవత్సరాలకు ఒకసారి ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా మార్పులు, చేర్పులు చేస్తున్నారు. పరిశ్రమల్లో డిమాండ్ ఉన్న సెమీ కండక్టర్స్, ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ లాంటి పది కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం టీసీఎస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.

**ఉన్నత విద్యలో**

డిగ్రీలో సిలబస్‌ను సమగ్రంగా మార్చేందుకు కసరత్తు సుమారుగా పూర్తయింది. డిగ్రీలో ఈ ఏడాది నుంచే 20కి పైగా కొత్త కోర్సులను అందుబాటులోనికి తీసుకురానున్నారు. ఇంటర్న్?షిప్ విధానాన్ని డిగ్రీ విద్యలోనూ తప్పనిసరి చేయనున్నారు. పని చేస్తూ విద్య నేర్చుకునే అప్రెంటిస్?షిప్? ఎంబెడెడ్? డిగ్రీ ప్రోగ్రామ్? (ఏఈడీపీ)లు పెద్ద ఎత్తున అందుబాటులోకి రానున్నాయి. జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం యూజీ, పీజీ విద్యలో ఎగ్జిట్ – ఎంట్రీ విధానం అమలు చేయనున్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులకు త్వరలో ఏఐపై శిక్షణ ఇవ్వనున్నారు. దీనితో పాటు అన్ని కోర్సులకు ఏఐని అనుసంధానం చేయడంపై ప్రభుత్వ స్థాయిలో సమాలోచనలు జరుగుతున్నాయి.

**నెలాఖరు నాటికి**

తెలంగాణ విద్యా విధానం – 2026 రూపకల్పనకు ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఛైర్మన్?గా గత సెప్టెంబర్?లో ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ నెలాఖరుకు విద్యా విధానాన్ని ఖరారు చేయనున్నారు. దీంతో మరిన్ని సంస్కరణలు అమల్లోకి రానున్నాయి. ఎస్?ఎస్?సీ, ఇంటర్ ?బోర్డు విలీనం, ఇంటర్? విద్యను పాఠశాల విద్య కిందకు తీసుకురావడం లాంటివి ఇప్పటికే ఖరారయ్యాయి.

# ఉరుములతో కూడిన వర్షం

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు హైదరాబాద్‌లో ఎండ దంచికొట్టింది. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశం మేఘావృతమై నగరంలోని అనేక ప్రాంతాల్లో తేలికపాటి వర్షం పడింది. కూకట్‌పల్లి, హైదర్ నగర్, జేఎన్టీయూ, మూసాపేట్, కేపీహెచ్‌బీ, ఆల్విన్ కాలనీ జీడిమెట్ల, సుచిత్ర, కొంపల్లి, బహదూర్పల్లి, గండి మైసమ్మ, కాప్రా, ఏఎస్ రావు నగర్, ఈసీఐఎల్ ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. అయితే అప్పటివరకు ఆకాశంలో భగభగమన్న సూర్యుడు మాయమై ఒక్కసారిగా నగరమంతటా మేఘాలు కమ్ముకున్నాయి. భారీ వర్షం కురుస్తుందనుకున్న చాలాచోట్ల చిరుజల్లులకే పరిమితమైంది. కాప్రా, ఈసీఐఎల్ పరిధిలో మాత్రం మోస్తరు వాన పడింది.

**30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో**

తెలంగాణ రాష్ట్రంలో ఇవాళ, రేపు ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ద్రోణి, క్యాములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షం కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

ఇవాళ ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు మెరపులు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు



వెల్లడించింది.

**గరిష్ట ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం**

నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.

**గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అన్ని జిల్లాల్లోనూ 41 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా నిర్మల్ జిల్లాలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత, ములుగు, ఆదిలాబాద్, జగిత్యాలలో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటాయి.

# పైసలు ల్లేకుండానే పదవులు

## ఉత్సవ విగ్రహాలుగా నామినేటెడ్ నేతలు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెం టనే 37 మందిని ఛైర్మన్లుగా నామినేటెడ్ పదవుల్లో భర్తీచేసింది. ఆ తర్వాత మరో ఐదారుగు రిని ప్రభుత్వం నియమించింది. ఇంకా భర్తీచేయని నామినేటెడ్ పోస్టులు 30కి పైగానే ఉన్నాయి. అయితే మొదటి విడతలో భర్తీచేసిన వాటిలో కీలకమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ, మహిళా, దివ్యాంగులతో పాటు వివిధ కులాల కార్పోరేషన్లు కూడా ఉన్నాయి.మొదటగా భర్తీచేసిన ఛైర్మన్ల పదవీ కాలం జూలై రెండోవారంలో ముగుస్తుంది. అయితే వీరి పదవీ కాలంలో ఏ ఒక్కరికి కూడా కార్పోరేషన్ల ద్వారా నిధులు ఇవ్వలేదు. దాంతో కార్పోరేష న్ల ద్వారా సాయం చేయలేని పరిస్థితి నెలకొన్నది. ఆయా కార్పోరేషన్ల ఛైర్మన్లకు రుణాలు ఇప్పించాలని నిత్యం ఒత్తిడి ఉన్నా.. ఛైర్మన్లు చేసేదేమీలేక మిన్నకుండిపోతున్నారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు, సమావేశాలకు వెళ్లడం తప్ప.. ప్రభుత్వపరంగా నిరుద్యోగ యువతకు, నమ్ముకున్న కేడర్‌కు న్యాయంచేయలేని పరిస్థితి వారిది. పదవీకాలం ముగియనుం డటం తో తమకు మరోసారి అవకాశం కల్పించాలని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. రాష్ట్రంలోని వివిధ కార్పోరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించలేని దుస్థితి నెలకొన్నది. నిధుల లేమితో గతేడాది అట్టహాసంగా ప్రారంభించిన యువ వికాసం పథకం అటకెక్కింది. ఈ పథకం కోసం లక్షలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. అయితే సర్కార్ నిధులు విడుదల చేయకపోడంతో నిరుద్యోగ యువత ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పిషర్మెన్, వికలాంగులతో పాటు వివిధ కులాల ఫెడరేషన్లు, కార్పోరేషన్లలో.. యువతకు ఉమ్మడి రాష్ట్రం లో ప్రతి ఏటా సబ్సిడీ ద్వారా ప్రభుత్వం రుణాలు ఇవ్వడం జరుగుతుండేది. కానీ, రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితి మారి పోయింది. బీఆర్ఎస్ హయాంలో రెండు, మూడేళ్లు నిరుద్యోగ యువతకు రుణాలు ఇచ్చినా.. వాటికి సబ్సిడీని విడుదల చేయలేదు. కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తికావస్తున్నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఆయా కార్పోరేషన్ల ద్వారా రుణాలు ఇవ్వలేదు. ఎన్నికల ముందు ఇప్పుడున్న కార్పోరేషన్లకు అదనంగా కులాలవారీగా కార్పోరేషన్లు ఏర్పాటుచేసి.. ఆయావర్గాల యువతను రుణాలు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేస్తామన్న హామీ నీటి మూటగానే మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ సర్కార్ కార్పోరేషన్ల ద్వారా కొత్త రుణాలు ఇవ్వకపోగా.. గత ప్రభుత్వం హయాంలో ఇ చ్చిన రుణాలకు కనీసం సబ్సిడీ నిధులను కూడా విడుదల చే యడం లేదు. దీంతో గతంలో రుణాలు తీసు కున్న వ్య క్తులు.. తిరిగి బ్యాంకులకు అప్పులు



చెల్లించలేని పరిస్థితి నెలకొన్నది.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా గత ప్ర భుత్వంలో లక్షలాది మంది యువత ఎ క్కువగా వాహనాలు తీసుకొని సొంతంగా నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు.రూ. 1 లక్ష వరకు 80 శాతం, రూ. 2 లక్షల వర కు 70 శాతం, రూ. 3 నుంచి రూ. 10 లక్షల వరకు 60 శాతం వరకు ఇస్తామన్న సబ్సిడీని ప్రభుత్వం ఇప్పటీ వరకు విడుదల చేయకపో వడంతో లబ్దిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గిరిజన కార్పోరేషన్ ద్వారా ఎస్టీ యువత దాదా పు 29 వేల మంది వరకు సబ్సిడీ రుణాల కోసం ఎదురు చూ స్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యాంకుల ద్వారా రు ణాలు తీసుకున్నారు.వీరికి సబ్సి డీ కింద ప్రభుత్వం సుమారుగా రూ. 221 కోట్ల వరకు విడుదల చేయాల్సి ఉంది. ఎస్సీ కార్పోరేషన్ నుంచి కూ డా గత సర్కార్ హయాంలోనే 50 వేల మందికి పైగా పథకాల కింద సబ్సిడీ రుణాలు తీసుకున్నారు. ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ కింద విడుదల చేయాల్సిన రూ. 300 కోట్ల వరకు ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టినట్లు అ ధికారులు పేర్కొంటున్నారు. బీసీ కార్పోరేషన్‌తో పాటు మిగతా కులాల కార్పోరేషన్లలోనూ ఇదే పరిస్థితి.

## రెండో రోజూ ఆర్టీసీ కార్మికుల సమ్మె

-మొదటిపేజీ తరువాయి

కొన్ని జిల్లాల్లో పలుచోట్ల ఉదయం నుంచే డిపోల వద్ద కార్మికులు బైఠాయించి నిరసన తెలుపుతున్నారు. పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సులను కార్మికులు అడ్డుకుంటున్నారు. కార్మికుల ధర్నాకు వివిధ పార్టీల నాయకులు ఇప్పటికే మద్దతు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేక ఆటోలు, క్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా ప్రైవేటు వాహనదారులు ఛార్జీలు పెంచడంతో వాపోతున్నారు. ఎక్కువగా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు, దినసరి కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. తమ డిమాండ్లపై హామీ ఇచ్చే వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులు తేల్చి చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో ఆర్టీసీ డిపోల వద్ద పోలీసుల బందోబస్తు నిర్వహిస్తున్నారు.

**నిర్మానుష్యంగా ఎంజీబీఎస్, జేబీఎస్**

హైదరాబాద్ జంటనగరాల్లో రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ఎంజీబీఎస్, జేబీఎస్ ప్రాంగణాల నుంచి ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కలేదు. ప్రయాణికులు లేక ఎంజీబీఎస్, జేబీఎస్‌లు నిర్మానుష్యంగా మారాయి. ఆర్టీసీ తలపెట్టిన సమ్మె తెలియక ఎంజీబీఎస్, జేబీఎస్‌కు కొందరు ప్రయాణికులు వస్తున్నారు. ఎంజీబీఎస్, జేబీఎస్‌లో గంటల తరబడి వేచి చూస్తున్నారు. బస్సులు రాకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. ఎంజీబీఎస్ నుంచి స్వల్ప స్థాయిలో అద్దె బస్సులు నడుస్తున్నాయి. హైదరాబాద్‌లో ప్రయాణికులు ఎక్కువగా ఎంఎంటీఎస్, మెట్రో రైళ్లను ఆశ్రయిస్తోన్నారు. ఎంజీబీఎస్ నుంచి పొరుగు రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర బస్సులు నడుస్తున్నాయి.

**వరంగల్‌లో ఎక్కడికక్కడ బస్సులు**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తొమ్మిది డిపోల్లో నిలిచిపోయిన 600 బస్సులు నిలిచిపోయాయి. పలు బస్టాండ్‌ల వద్ద పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. హనుమకొండ జిల్లాలోని పరకాల ఆర్టీసీ డిపో ఎదుట కార్మికుల నిరసన చేపట్టారు. బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారుల ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ కార్మికులు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 11 డిపోల ఎదుట ఆర్టీసీ కార్మికుల సమ్మె చేస్తున్నారు. కరీంనగర్ పరిధిలోని డిపోల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం అధికారులు అద్దె ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. కామారెడ్డి డిపో ముందు భారీగా పోలీసులు మోహరించారు. పోలీసుల పహారా నడుమ అద్దె బస్సులను అధికారులు నడిపిస్తున్నారు. కామారెడ్డి బస్టాండ్ వద్ద కార్మికుల టెంటును పోలీసులు తొలగించారు.

**పోలీసులకు కార్మికులుకు వాగ్వాదం**

నల్గొండ, మిర్యాలగూడ డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల ధర్నా చేశారు. బీఆర్టీయూ, బీఆర్ఎస్వీ నాయకులు ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. డిపోల నుంచి వెళ్తున్న ప్రైవేటు బస్సులను కార్మికులు అడ్డుకోగా పోలీసులు, కార్మికులకు మధ్య వాగ్వాదం చెలరేగింది. సూర్యాపేటలో ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. ప్రైవేటు సిబ్బందితో నడిపిస్తున్న బస్సులను ఆర్టీసీ కార్మికులు అడ్డుకుంటున్నారు.

**కార్మికుల ర్యాలీ**

ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్లను నెరవేర్చాలని తలపెట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్? జిల్లాలోని మంచిర్యాల డిపోలో ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడా నిలిచిపోయాయి. తమ సమస్యలపై ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు మంచిర్యాల ఆర్టీసీ డిపో నుంచి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తమ న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలని, నినాదాలు చేశారు.

## ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి

25న అన్ని డిపోల్లో వంటవార్పు, 26న జిల్లాల్లో ఆర్టీసీ సంఘాల కార్మిక కవాతు, 27న ప్రజాప్రతినిధులకు వినతిపత్రాల అందజేత, అన్ని డిపోల్లో బతుకమ్మలతో మహిళా ఉద్యోగుల నిరసన, 29న డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శనలు ఉంటాయన్నారు.

**ఒంటికి నిప్పంటించుకున్న డ్రైవర్**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె రెండోరోజు కొనసాగుతోంది. పలుచోట్ల ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సమ్మె ఉద్రిక్తంగా మారింది. ఇవాళ రెండోచోట్ల ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న కోలా శంకర్ గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. టీజీఎస్?ఆర్టీసీని రాష్ట్రం ప్రభుత్వంలో విలీనం చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ నర్సంపేట బస్టాండ్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన కోలా శంకర్ గౌడ్‌ను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అనంతరం డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సత్య శారద, సీపీ సన్‌ప్రీత్ సింగ్‌లు ఎంజీఎం ఆస్పత్రికి చేరుకున్నారు.డ్రైవర్ శంకర్‌గౌడ్ ఆరోగ్య పరిస్థితిని ఎంజీఎం వైద్యులు వివరించారు. శంకర్‌గౌడ్‌ను కాలిన గాయాలతో ఆస్పత్రికి తీసుకువచ్చారని, శంకర్‌గౌడ్‌కు 60 నుంచి 80శాతం కాలిన గాయాలయ్యాయని తెలిపారు. ప్రస్తుతం శంకర్‌గౌడ్‌ను వెంటిలేటర్‌పై ఉంచామన్న వైద్యులు శంకర్‌గౌడ్ ఆరోగ్యం నిలకడగానే ఉందని ఎంజీఎం వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.

**మరో రెండు ఘటనలు**

మరోవైపు నల్గొండలో కూడా ఆర్టీసీ కార్మికుల సమ్మెలో ఉద్రిక్తంగా మారింది. మిర్యాలగూడ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న వెంకన్న నల్గొండ డిపో వద్ద ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, తోటి ఆర్టీసీ కార్మికులు ఆయన్ను రక్షించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఖమ్మం జిల్లా భద్రాచలం డిపో డ్రైవర్ లింగారెడ్డి గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఖమ్మంలోని ఇండస్ ఆస్పత్రిలో చికిత్స లింగారెడ్డి పొందుతున్నారు.

## ఆలయాలకు రక్షణ కరువు...

**హైదరాబాద్ :** దేవాలయాల్లో దేవుడి సొమ్ముకు రక్షణ కరువవుతోంది. భక్తులు భక్తితో సమర్పించే కానుకలు, ఆభరణాల నిర్వహణలో కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో విలువైన సొత్తు మాయమవుతోంది. చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి బల్కంపేట ఎల్లమ్మ, సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయాల వరకు పలుచోట్ల అవకతవకలు వెలుగుచూశాయి.చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఒక భక్తుడు అందజేసిన 2.30 కిలోల వెండి కిరీటానికి సంబంధించి రశీదు ఇవ్వకపోవడం, దానిని రిపేరు పేరుతో బయటకు పంపి నాలుగేళ్లు దాటినా తిరిగి తీసుకురాకపోవడం చర్చనీయాంశమైంది. దీనిపై దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు విచారణ జరిపి, ఈఓ కె.రామాంజనేయులుపై సస్పెన్షన్ వేటు వేశారు. అలాగే బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో బంగారు, వెండి వస్తువుల నిర్వహణలో లోపాలు, బయోమెట్రిక్ హాజరు పాటించకపోవడం వంటి కారణాలతో ఈఓ శేఖర్, సూపరింటెండెంట్ హైమావతిలను అధికారులు సస్పెండ్ చేశారు.సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో అమ్మవారి ఆభరణాల లెక్కల్లో భారీ తేడాలున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. 2006 నాటి లెక్కల ప్రకారం ఆలయంలో 5 కిలోల 473 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారు ఆభరణాలు ఉండాలి. కానీ 2017లో నాటి ఈఓ స్వాధీనం చేసుకున్న సమయంలో కేవలం 2 కిలోల 132 గ్రాముల 94 మిల్లీగ్రాముల నగలకు సంబంధించిన వివరాలే ఉన్నట్లు సమాచారం. మిగిలిన ఆభరణాల ఆచూకీపై స్పష్టత లేదని ఆలయ పరిరక్షణ సంస్థ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు.చాలాచోట్ల భక్తులు సమర్పించే వెండి, బంగారు కానుకలకు ఆలయ అధికారులు రశీదులు ఇవ్వడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయి. దు?లపల్లికి చెందిన సుజాత అనే భక్తురాలు సంతోషీమాత ఆలయానికి వివిధ సందర్భాల్లో సమర్పించిన 1.25 కేజీల వెండి, 21 గ్రాముల నెక్లెస్, బంగారు ముక్కుపుడకలకు రశీదు అడిగితే అధికారులు దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆలయ ఆభరణాల రక్షణ కోసం దేవాదాయ శాఖ కొన్ని స్పష్టమైన నిబంధనలు విధించింది.భక్తులు సమర్పించే బంగారానికి తూకం వేసిన రశీదు, ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఇవ్వాలి.ప్రతి వస్తువును ఫోటో తీసి, దాని వివరాలను ఈఓ, ఛైర్మన్, అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాలకు పంపాలి.నిత్యం అలంకరించే నగలు అర్చకుల ఆధీనంలో ఉండాలి, మిగిలినవి బ్యాంకు లాకర్లలో భద్రపరచాలి


# సంపాదకీయం

## రాజకీయ ప్రత్యర్థులుగా ఆడపడుచులు

సాధారణంగా రాజకీయ పార్టీలు వేర్వేరు మార్గాల్లో వెళ్తుంటాయి. సిద్ధాంతాలతో పాటు భావజాలం వేరువేరుగా ఉంటుంది. అంతిమంగా ప్రజలకు మేలు చేయడమే కానీ.. వెళ్లే మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన విపక్షాలుగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు ఒకే సారూప్యతతో ముందుకు వెళ్లడం విశేషం. చాలా అంశాల్లో ఆ రెండు పార్టీలు ఒకే విధానంతో ముందుకు వెళ్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఒకే రకమైన వ్యవహార శైలి.. ఒకే రకమైన భావజాలం రెండు పార్టీల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. అలా జరుగుతుందా కేసీఆర్, జగన్ నేతలూ మూడో ఫ్రంట్ కడతారా. దేశ రాజకీయాల్లో కీలకమైన మలుపు తిప్పుతారా ఇవన్నీ ప్రశ్నలే. ఇంకా చెప్పాలీ అంటే ఊహాగానాలే కూడా. ఎందుకంటే ఈ ఇద్దరూ రాజకీయంగా మంచి స్నేహితులు అని ప్రచారంలో ఉన్నా ప్రస్తుతం ఇద్దరి రాజకీయాలూ కొంత ప్రతికూల వాతావరణంలో సాగుతున్నాయి. ఇద్దరూ మాజీ సీఎంలు అయ్యారు. ఇద్దరూ విపక్షంలోకి వచ్చేసారు. రెండు చోట్లా బలమైన ముఖ్యమంత్రులతో పోరాటం చేయాల్సి వస్తోంది. దానికి తోడు ఇద్దరి రాజకీయ ప్రత్యర్థులు వేరుగా ఉన్నారు. ఏపీలో టీడీపీతో జగన్ ఫైట్ చేస్తున్నారు. అవతల కాంగ్రెస్ తో కేసీఆర్ రాజకీయ యుద్ధం చేస్తున్నారు. అంతే కాదు జగన్ బీజేపీ పట్ల సాఫ్ట్ కార్నర్ తో ఉంటున్నారు. కేసీఆర్ కి తెలంగాణాలో బీజేపీ కూడా ఒక రాజకీయ ప్రత్యర్థి గానే ఉంది అన్నది రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు ఇదిలా ఉంటే కేంద్రంలోని బీజేపీ నాయకత్వం లో నడిచే ఎన్డీయే ప్రభుత్వం ఏ బిల్లు ప్రవేశపెట్టినా జగన్ పార్టీ వైసీపీ మద్దతు ఇస్తోంది. తాజాగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది అంతా కూడా తమకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని గగ్గోలు పెడుతున్న వేళ జగన్ మద్దతు ఇచ్చారు. అక్కడితో ఆగకుండా ఆయన జాతీయ స్థాయిలో విపక్షాల తీరుని గట్టిగా విమర్శించారు. బీజేపీకి మద్దతుగా మాట్లాడారు. ఇదే మరింతగా న్యూట్రల్ రాజకీయ వర్గాలకు సైతం ఆగ్రహం కలిగేలా చేసింది అని అంటున్నారు. జగన్ బీజేపీకి సరెండర్ అయిపోయారు అంటూ కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నుంచి విమర్శలు వచ్చిపడ్డాయి. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కి అత్యంత సన్నిహితుడు జగన్ వైసీపీని పెట్టిన తొలి నాళ్ళలో ఆయనతో కలిసి పనిచేసిన మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకుడు గోనే ప్రకాశరావు అయితే జగన్ తీరుని పూర్తిగా తప్పుపట్టారు. జగన్ ఉంటే ఎన్డీయేలో ఉండాలి లేకపోతే ఇండియా కూటమిలో ఉండాలి. అటూ ఇటూ కాకుండా ఏమిటీ రాజకీయ వైఖరి అంటూ గోనె దుయ్యబెట్టారు. కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వడం ఇష్టం లేకపోతే కేసీఆర్ తో కలసి జగన్ మూడో ఫ్రంట్ ఏర్పాటు చేసుకోవచ్చు కదా అని కీలక సలహా కూడా ఇచ్చారు. మీ ఇద్దరూ మిత్రులే కదా అని కూడా అన్నారు. ఈ విధంగా బయట ఉంటూ ఎన్డీయేకు మద్దతు ఇవ్వడమేంటని ఎకసెక్కమాడారు. స్టూడెంట్స్‌పై వేధింపుల ఆరోపణలు నిజమేగోనె ప్రకాశరావు ఇచ్చిన సలహా బాగానే ఉన్నా అది కుదిరే పనేనా అని అంటున్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నపుడు బీఆర్ఎస్ పేరుతో ప్రయోగాలు చేసిందే మూడో ఫ్రంట్ కోసం. కానీ అసలుకే ఎసరు వచ్చింది.. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఎప్పుడు ఫామ్ హౌస్ కే పరిమితం అవుతున్నారు. ఆయన ప్రజల్లోకి వచ్చింది చాలా తక్కువ. అలాగని అసెంబ్లీకి వెళ్ళరు. టైగర్ కు టైం వచ్చింది అంటూ పార్టీ శ్రేణులు గర్వంగా చెబుతుంటాయి. కానీ ఆయన ప్రజల్లోకి వచ్చింది లేదు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి తీరు సైతం అలానే ఉంటుంది. ఆయన ప్యాలెస్ ల చుట్టూ తిరుగుతుంటారు. వారంలో నాలుగు రోజులపాటు బెంగళూరు ఎలాహంక ప్యాలెస్ లో ఉంటారు. మూడు రోజులు తాడేపల్లి ప్యాలెస్ లో గడుపుతారు. ఇప్పుడు హైదరాబాద్ ప్యాలెస్ కి వెళ్తానంటున్నారు. ఈయన సైతం అసెంబ్లీకి హాజరు కావడం లేదు. ప్రజల మధ్యకు వచ్చే సాహసం చేయడం లేదు. అయినా సరే వచ్చే ఎన్నికల్లో తమదే అధికారం అని ఈ ఇద్దరు నేతలు చెబుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం విషయంలో సైతం వీరు సానుకూలంగానే ఉంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అయితే కెసిఆర్ ప్రధాని నరేంద్ర మోడీని టార్గెట్ చేసుకుంటూ మాట్లాడేవారు. వ్యక్తిగత విమర్శలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ కేంద్రానికి చిన్న విమర్శ కూడా చేయడం లేదు. జగన్మోహన్ రెడ్డి తీరు గురించి చెప్పనవసరం లేదు. విమర్శలు చేయలేదు సరి కదా.. తిరిగి వ్యతిరేక కూటమికి మద్దతు తెలుపుతున్నారు. అప్పట్లో ప్రత్యేక హోదా విషయంలో చిన్నపాటి విమర్శలు కూడా చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు. రెండు పార్టీలకు ఆడపడుచుల బెడద తప్పడం లేదు. ఏపీలో సోదరుడు జగన్మోహన్ రెడ్డిని విభేదిస్తున్నారు షర్మిల. రాజకీయ ప్రత్యర్థులుగా మారిపోయారు. తెలంగాణలో సోదరుడు కేటీఆర్ తో పాటు తండ్రిని వ్యతిరేకిస్తున్నారు కవిత. ఘాటైన విమర్శలు చేస్తూ సొంత పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు చేసుకుంటున్నారు కవిత. అయితే ఈ ఇద్దరు ఆడబిడ్డలకు సోదరుల కాలకేయ సోషల్ మీడియా సైన్యం చుక్కలు చూపిస్తోంది. మరోవైపు ఏపీలో జగన్మోహన్ రెడ్డి, తెలంగాణలో కేటీఆర్ పాదయాత్రలకు సిద్ధపడుతున్నారు. వారికి పోటీగా చెల్లెలు సైతం పాదయాత్ర దిశగా ఆలోచనలు చేస్తున్నారట. మరోవైపు జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తే ఎలివేషన్లు మామూలుగా ఉండవు. చిన్నపిల్లల సీన్ క్రియేట్ చేస్తారు. జగన్ మామయ్య అంటూ గుక్క తిప్పి ఏడుస్తారు. అయితే ఈ ఎలివేషన్లు వెనుక ఐప్యాక్ హస్తం ఉంటుంది. అటువంటిదే ఇటీవల తెలంగాణలో కెసిఆర్ కూడా చేసి చూపించారు. జగిత్యాల సభకు వెళ్తున్న క్రమంలో ఓ తండ్రి చెంతనే ఉన్న పిల్లకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చి ఆశ్చర్యపరిచారు. అదంతా ఎలివేషన్లలో భాగమేనని తెలుస్తోంది. ఇలా ఆ రెండు పార్టీల భావసారుప్యత ప్రతి దాంట్లోనూ కనిపిస్తోంది. ఇపుడు తెలంగాణాలో అధికారం దక్కించుకోవడమే కేసీఆర్ ప్రధాన లక్ష్యం. జగన్ విషయం చూస్తే ఆయన ఏపీ గడప దాటి బయట రాజకీయాలు చేసేందుకు అసలు ఇష్టపడరు. కేవలం ఆంధ్రాకే పరిమితం అవుతూ వస్తున్నారు. పైగా బీజేపీ పట్ల సానుకూలంగా ఉంటూ వస్తున్నారు. దానికి కారణం ఎవరికీ తెలియదు కానీ కాంగ్రెస్ వ్యతిరేకత అని అంటున్నారు. ఇక 2029 లో దేశంలో రెండే కూటములు పోటీ పడే సీన్ ఉంది. అవి ఎన్డీయే ఇండియా కూటములు. జగన్ కి ఇండియా కూటమి బహు దూరం. అందులో కాంగ్రెస్ ఉంది కాబట్టి చేరే ప్రసక్తి లేదు. అలాగని ఎన్డీయేలో చేరాలీ అంటే అందులో ఇప్పటికే చంద్రబాబు పవన్ ఉన్నారు. పైగా తనకు ఉన్న మైనారిటీ ఓట్లు పోతాయని జగన్ బాహాటంగా పొత్తు పెట్టుకోరు. అలాగని బీజేపీకి కాంగ్రెస్ కి సమ దూరం పాటించేది కూడా లేదని అంటున్నారు. మొత్తం మీద జాతీయ స్థాయిలో వైసీపీది ఒక నిలకడ లేని రాజకీయం అని ప్రత్యర్థులు విమర్శిస్తున్నా వైసీపీ అధినాయకత్వం మాత్రం తన రూటే సెపరేట్ అంటోంది. సో మూడో ఫ్రంట్ ముచ్చట అయితే జగన్ కేసీఆర్ లు చేసేది ఉండదనే అంటున్నారు. ఒకవేళ బీజేపీ ఓటమి చెంది కేంద్ర రాజకీయాల్లో మూడవ కూటమిగా ఎవరైనా ముందుకు వస్తే అందులో వైసీపీ కీలకంగా వ్యవహరించవచ్చు అని అంటున్నారు. అలాంటి కూటమికి కేసీఆర్ మద్దతు కూడా ఉండే చాన్స్ ఉందని అంటున్నారు.

# ఇంకెంతకాలం?.. పరసేవా పరాయణత్వం!


పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో చోటుచేసుకున్న పరిణామాలను నిశితంగా కాకపోయినా మోస్తరు పరిశీలించినా చిన్నప్పుడు బడిలో చదువుకున్న స్వయం పోషకాలకు, పరపోషకాలకు మధ్య ఉండే తేడా గుర్తుకొచ్చింది. ఆత్మగౌరవం, అస్తిత్వం, రాజకీయార్థకోణంలో చూసినప్పుడు ఈ తేడా మరింత స్పష్టమైంది. అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో జరిగిన చర్చ అనేకానేక ఆసక్తికరమైన అంశాలను మళీ ?లమళ్లీ తెరముందుకు తెచ్చేందుకు పార్లమెంట్ సభ్యులు, కేంద్రమంత్రులు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రాల ప్రజల ఆకాంక్షల ప్రతినిధులుగా ప్రతినిధులుగా వ్యవహరించిన తీరుకు ముచ్చటేసింది. అదే తెలంగాణ నుంచి లోక్‌సభలో ప్రతినిధులుగా ఉన్న మననాయకుల తీరును చూసినపుడు ఒళ్లంతా అగ్నిగోళమైంది. పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంపై అక్కసు వెళ్లగక్కినప్పుడు..అధికార అహంకారంతో విర్రవీగుతూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని కించపరుస్తున్నప్పుడు ఒళ్లు రోమాంచితమైంది. ఆరు దశాబ్దాల అవిరామ ఆకాంక్షను లెక్కలేకుండా ఎగతాళి చేస్తున్నప్పుడు.. వందల మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలు, తెలంగాణ సమాజ వీరోచిత పోరాటాలను నెమరువేసుకుంటూ 13 ఏండ్లుగా స్వరాష్ట్రంలో భానూదయాన్ని స్వాగతిస్తున్న ఈ గడ్డపై పార్లమెంట్ సాక్షిగా 'సూర్య'గ్రహణం పట్టినందుకు మనసు కలికలి అయింది. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యం 'దేశ విభజనను చేసినట్టే... ఇండియా-పాకిస్థాన్‌ను విడగొట్టినట్టే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను విడగొట్టింది' అనే పోలికతో విషం చిమ్ముతున్నప్పుడు గురజాడ గిరీశం గుర్తుకొచ్చిండు. అవును. నిజం. గిరీశం పాత్రధారి 'మనవాళు ఉత్త......!' అన్నట్టే అనిపించింది. తెలంగాణపై అంతలేసి మాటలు అంటున్నా సభలో ఉండి కూడా ఉత్సవ విగ్రహాల కన్నా హీనంగా ప్రాణంలేని బొమ్మలుగా పడిఉన్న తీరును చూస్తే జాలికలిగింది. అయితే, అన్నింట్లో అదే ఉత్సవ విగ్రహ పాత్ర పోషిస్తున్నారా? అంటే అలా పోషించటంలేదు. తెలంగాణ నుంచి గెలిచినవాళ్లకు సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే ఎక్కువ అని తమ నాయకుడిని పల్లెత్తు మాటంటే ఊరుకునేది లేదు అన్నట్టు వ్యవహరించిన




తీరుకు ఒళ్లంతా జ్వాలాతీతమైంది. తెలంగాణ ఏర్పాటుపై విషం కక్కటానికి కొద్ది నిమిషాల ముందే అదే బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తమిళులు 'భాషావేర్పాటువాదులు' అని వ్యాఖ్యానించారు. అంతే, సభ ఒక్కసారిగా వేడెక్కింది. డీఎంకే, కాంగ్రెస్, వీసీకే ఇలా పార్టీలకు అతీతంగా తమిళ ఎంపీలంతా లేచి అభ్యంతర పెట్టారు. తక్షణమే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సిద్ధాంతాలు, వైఖరులు ఏ పార్టీవి వారివే అయినా తాము తమిళగడ్డ బిడ్డలమని, తమ ప్రజల ఆకాంక్షలకు ఎవరు విఘాతం కలిగించినా సహించమని చెప్పిన తీరుకు సెల్యూట్ చెప్పాలని అనిపించింది. డీఎంకే ఎంపీలు రాజా, కనిమొళి, జమ్ము కశ్మీర్ ఎంపీ అల్తాఫ్ అహ్మద్ నియోజకవర్గాల పునర్విభజన కశ్మీర్ ప్రజల ఆకాంక్షలను, వారి ఆత్మను ఎట్లా విచ్ఛిన్నం చేసిందీ కండ్లకు కట్టినప్పుడు, పంజాబ్ ఎంపీ ప్రొఫెసర్ హర్‌సిమ్రత్ కౌర్ బాదల్, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోల్‌కతా కాళీమాతగా ఎట్లా బెంగాల్‌ను కాపాడుతుంది? అని వివరిస్తూ తమతమ ప్రాంతాల ప్రతిష్ఠను పార్టీలకు అతీతంగా ఆకాశానికి ఎత్తిన వైనానికి, తెలంగాణ చెట్టు పేరు చెప్పుకొని గెలిచి ఆ చెట్టుకొమ్మనే కాదు ఆ చెట్టు వేర్లనే తెగనరికేందుకు సాహసిస్తుంటే మన పుణ్యాత్ములు చేవహీనమై, అచేతన జీవుల్లా పడి ఉన్నారేంది? అనే వేదన వెంటాడింది. తెలంగాణ ఆత్మ నిండినవాళ్లు, తెలంగాణ ఉద్యమంలో మమేకమైనవాళు.. తెలంగాణ సాంస్కృతిక వారధులుగా ఉన్నవాళ్లు సభలో లేకపోవటం తెలంగాణకు జరిగిన తీరని అన్యాయమే. అదే సమయంలో సభానాయకుడిపై విపక్ష సభ్యుడు ఒక్క మాటంటే మాత్రం ఉన్నపళంగా లేచి ఆక్షేపించటం, ఆగ్రహం వ్యక్తం చేయటమే కాదు ఏకంగా క్షమాపణ చెప్పాల్సిందేనని తెలంగాణ ఓట్లతో గెలిచిన కేంద్రమంత్రి పట్టుబట్టారు. అంటే ఆ నాయకుడికి నాయకుడే ప్రధానం కానీ, తెలంగాణ అప్రధానం. ఈ క్రమంలోనే తెలంగాణ ఆత్మగౌరవ, అస్తిత్వ అంశతోనే కాదు రాజకీయార్థిక కోణంలోనూ స్వయంపోషకులే కావాలి. అంతేకాదు పరపోషక.. పరకీర్తి పరులు ఎందరున్నా తెలంగాణకు అపకీర్తే.

# పుస్తకం ఓ నిశ్శబ్ద విజ్ఞాన విస్ఫోటనం !

నేటి డిజిటల్ యుగంలో "లుకింగ్ కల్చర్ పెరుగుతూ, రీడింగ్ కల్చర్ సన్నగిల్లుతోంది". చదవడం అనే కళ క్రమంగా కళావిహీనం అయిపోతున్నది. చదవడం అంటే తెలియని విషయాలను తెలుసుకోవడం, అజ్ఞాన చీకట్ల నుంచి జ్ఞాన వెలుగుల వైపు అడుగులు వేయడం. చదవడానికి ఏకాగ్రత, తపన కావాలి. చదవడాన్ని అమితంగా ఇష్టపడితే ఏకాగ్రత దానంతట అదే వస్తుంది. స్మార్ట్ ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాల్లోంచి బయట పడడం అసాధ్యంగా తోస్తున్నది. ప్రతి నెల లేదా సంవత్సరంలో ఇన్ని పుస్తకాలు చదవాలనే నియమం పెట్టుకోవాలి. పుస్తకాలు కొనడం అలవాటు చేసుకోవాలి. ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనం ఎదగడానికి అవసరమైనది చదువు అని నమ్మాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాల చదువుకు తప్పనిసరిగా సమయం ఇవ్వాలి. వారు ఇతర ఆసక్తిగల అంశాలకు సంబంధించిన పుస్తకాలను కూడా చదవడం అలవాటు చేసుకోవాలి.ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవం-2026: పుస్తకాల ప్రాధాన్యం, వాటి అపార శక్తి సామర్థ్యాలను ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏట 23 ఏప్రిల్ రోజున " ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవం (వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ డే)" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 2026 వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ దినోత్సవ ఇతివృత్తంగా "ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో సాహిత్య పాత్ర" అని అంశంతో పాటు పుస్తక పఠనం, ముద్రణ, కాఫీరైట్స్ పట్ల ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవ వేదికగా విద్య, సాహిత్యం, అవగాహన, సమగ్రాభివృద్ధి సాధనలో పుస్తకాల పాత్ర వెలకట్టలేనిది ప్రచారం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతున్నది. చదువును నమ్మినవాడు ఎన్నటికీ చెడిపోడని, మనం నేర్చుకున్న ప్రతి విషయం మనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యావేత్తలు మాత్రమే సమాజంలో గుర్తింపు, గౌరవాలను పొందుతారని తెలుసుకోవాలి. "పుస్తకం ఓ నిశ్శబ్ద విజ్ఞాన విస్ఫోటనం" అని గుర్తించిన వారు జీవితంలో ఎత్తుపల్లాలను సునాయాసంగా అధిగమిస్తారు. ప్రముఖుల జీవిత చరిత్రలు చక్కని మార్గాన్ని చూపుతాయి: "స్వానుభవంతో నేర్చుకున్న వారు అవివేకులు, ఇతరుల తప్పుడు అనుభవాలతో నేర్చుకున్న వారు వివేకవంతులు" అనే నినాదం విన్నాం. "నేను పుస్తకాలు కొన్న తర్వాత డబ్బు మిగిలితేనే తినుబండారాలు కొంటాను" అనే సూత్రం పాటిస్తూ పుస్తకాలు కొనడానికి, వ్యక్తిగత లైబ్రరీ నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదివితే తెలివి పెరుగుతుంది, మెదడు చురుకుగా పనిచేస్తుంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మేధావుల జీవిత చరిత్రెరలు మనకు చక్కని మార్గనిర్దేశనం చేస్తూ, ప్రేరణగా నిలుస్తాయి. పుస్తక పఠనంతో విజ్ఞాన సమపార్జన జరిగి సరైన ఉద్యోగం, సమాజంలో గుర్తింపు దొరుకుతాయి. ఉద్యోగంతో జీవితంలో స్థిరత్వం



పెరుగుతుంది. స్థిరత్వంతో పౌర సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. పుస్తకాలు కొనడం, చదవడానికి సమయం ఇవ్వడం మంచి ప్రతిఫలాలను, జీవన సాఫల్య ఫలితాలను ఇస్తుందని తెలుసుకోవాలి. పుస్తకాలు కొని చదవకపోయిన యెడల మనం వెచ్చించిన ధనం వృథా అవుతుంది. ఇంట్లో పుస్తకాలు ఉంటే రోజు ఒకటి లేదా రెండు గంటలైనా చదవడం మంచిదని గమనించాలి. ప్రతి ఏట వంద వరకు పుస్తకాలు చదువే విధంగా మన జీవనశైలి ఉండాలి. వారాంత సెలవుల్లో చదవడానికి కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. పుస్తక పఠనం జీవనశైలిలో భాగం కావాలి: మీ జీవనశైలిని బట్టి చదవడానికి సమయం కేటాయించాలి. మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసేవారయితే ప్రయాణ సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించవచ్చు. బిడ్డకు పాలు పట్టే తల్లి కూడా పుస్తకాలను చదవవచ్చు. మనం తినేటప్పుడు, కార్యాలయాల్లో, పని ప్రదేశంలో, చివరికి వాష్ రూమ్‌లో కూడా ఆసక్తిగల వారు చదవవచ్చు. వారానికి సగటున 10 గంటలు చదివే అలవాటు ఉన్న వారు ఏడాదికి దాదాపు వంద పుస్తకాలు చదవవచ్చు. స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్ టాప్ తెరలపై సమయాన్ని వృథా చేయడం కన్న పుస్తక పఠనానికి అధిక సమయం ఇవ్వడం సముచితంగా ఉంటుంది. కౌమారదశలోనే పుస్తక పఠనం అలవాటు కావాలి: అందరు అన్ని రకాల పుస్తకాలను చదువలేరు. మనకు ఆసక్తి ఉన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం మనకు ఇష్టంగా ఉంటుంది. ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సమకాలీన సమస్యల గూర్చి చర్చించే పుస్తకాలు, మనం ఎంచుకున్న రంగానికి లేదా వృత్తికి సంబంధించినవి, ప్రముఖ నవలలు, పేరెన్నికగన్న రచనలు లాంటివి ఏవైనా చదవవచ్చు. కౌమార దశ నుంచే చదవడాన్ని ముఖ్య అలవాటుగా చేసుకోవాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవడం ఒక మంచి అలవాటు. పుస్తకాలు చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకోవడం మరువరాదు. పాక్షికంగా చదివిన పుస్తకం పేజీని పేపర్ ముక్క పెట్టి లేదా పేజీ మూల మలిచి గుర్తుంచుకోండి. మనకు నచ్చిన కొటేషన్లను నోట్ చేసుకోవాలి. చదవడానికి నియమ నిబంధనలు, సరైన సమయ సందర్భాలు అనేవి ఏవీ ఉండవు. పాఠకుడికి ఆసక్తి ఉంటే ఎడారిలో లేదా ఎండల్లో కూడా చదవవచ్చు. చదవడం వల్ల మనో విస్తృతి పెరుగుతుంది. సమాజం లోతులు అర్థం అవుతాయి. ఆత్మ విశ్వాసం అపారంగా పెరుగుతుంది. ప్రజాదరణ పెరుగుతుంది. పేరు ప్రఖ్యాతులు సాధిస్తారు. చదివి అర్థం చేసుకున్న విషయాలను ఆచరణలో పెడితే మీ వ్యక్తిత్వం మరింత ఇనుమడిస్తుంది. పుస్తకం హస్తభూషణమే కాదు మస్తిష్క వికాస సాధనం కూడా అని గుర్తుంచుకోవాలి. చదువును దుకాణంలో కొనడాని వీలు కాకపోవచ్చు, కాని పుస్తకాన్ని చదివి జ్ఞానాన్ని ఆర్జించవచ్చని మరిచి పోరాదు.

## దళిత గ్రామ అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేయాలి

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ మరియు ఎస్సి కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి మండల తహసిల్దార్ అధ్యక్షతన రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోని దళిత కమ్యూనిటీ ప్రజల ఆధ్వర్యంలో దళిత గ్రామ అభివృద్ధి కమిటీలను ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేయాలి. నూతన సంస్కరణలో భాగంగా గ్రామాలలో ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడిన దళితుల అభివృద్ధి కోసం దళిత అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయాలి. ఆ కమిటీలలో విద్యావంతులు. మహిళలు. యువకులు. దళిత ఉద్యోగి ఒకరు ఉండే విధంగా కమిటీలు ఏర్పాటు చేయాలి. దళిత కాలనీలలో మౌలిక వసతులు అయిన గృహ నిర్మాణం. రోడ్లు. డ్రైనేజీ. విద్యుత్ లైట్లు. అంబేద్కర్ భవనాల నిర్వహణ. అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ. గ్రామంలో ఉన్న పంచరాయి పోరంబోకు అసైన్డ్ భూముల అభివృద్ధికి గాను కృషి చేయాలి. దళితులలో అక్షరాస్యత శాతం మెరుగుపరిచే విధంగా అంగన్వాడి సెంటర్లు. ఎస్సీ హాస్టల్ పర్యవేక్షణ. 1989 లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం మరియు ప్రతి గ్రామంలో ప్రతినెల 30 తేదీన దళిత కాలనీలలో పౌర హక్కుల పరిరక్షణ చట్టం గురించి వివరించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. దళిత మహిళల పొదుపు సంఘాల అభివృద్ధికి గాను ఈ కమిటీలు పర్యవేక్షణ చేయాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దళిత కాలనీలలో అవగాహన చైతన్య కార్యక్రమాలను సంస్కృతిక కార్యక్రమాల ద్వారా నిర్వహించాలి. తెలంగాణ రాష్ట్ర జనాభాలో దళితుల యొక్క జనాభా ఎక్కువగా ఉంది కనుక ఈ వర్గం ప్రజలపై నిధులు నియామకాలలో ప్రభుత్వం ఎక్కువగా ప్రాథమిక కల్పించాలి. అంబేద్కర్ యువజన సంఘాల ఏర్పాటుకు కృషిచేసి దళిత నిరుద్యోగులకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా స్వల్ప కాళికా రుణాలను అందించాలి. దళిత నిరుద్యోగుల యువతకు స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పించాలి. ప్రతి మండల కేంద్రంలో దళిత నిరుద్యోగుల కోసం దళిత స్టడీ సెంటర్. దళిత నిరుద్యోగ యువతకు కోచింగ్ సెంటర్లను ప్రారంభించాలి. దళిత కాలనీలకు దళిత మహనీయుల యొక్క పేర్లను పెట్టి వారి ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేయాలని మనవి.

# ముఖంలో వాపులు వచ్చి అందవిహీనంగా కనిపిస్తుందా..

**అలా ఎందుకు జరుగుతుంది.. తగ్గాలంటే ఏం చేయాలి..?**



ఇంటర్నెట్‌లో ప్రస్తుతం రిలాక్సింగ్ ఫేస్ మసాజ్ వీడియోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. అలాగే ముఖంలో వచ్చే ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గిస్తాయని చెప్పే హెర్బల్ షాట్స్ కూడా చాలామంది ఉపయోగిస్తున్నారు. ఇన్‌ఫ్లమేషన్ అనేది శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ గాయాలు లేదా ఇన్‌ఫెక్షన్లకు ప్రతిస్పందనగా వచ్చే సహజ ప్రక్రియ. అయితే ఇది ఎక్కువకాలం కొనసాగితే హృదయ రోగాలు, మధుమేహం, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. అదే విధంగా ముఖంపై వచ్చే ఇన్‌ఫ్లమేషన్ వల్ల ఎర్రబడటం, వాపు, పఫ్‌నెస్ వంటి లక్షణాలు కనిపించి రూపాన్ని ప్రభావితం చేస్తాయి. ముఖంపై ఇన్‌ఫ్లమేషన్ ఎక్కువకాలం కొనసాగితే ఇన్‌ఫ్లమేజింగ్ అనే పరిస్థితి ఏర్పడుతుంది. దీని వల్ల కొల్లాజెన్, ఎలాస్టిన్ వంటి ముఖ్యమైన ప్రోటీన్లు దెబ్బతిని చర్మం ముందుగానే ముడతలు పడటం, వదులుగా మారటం, చర్మ రంగు అసమానంగా మారటం జరుగుతుంది. మొటిమలు, రోజేసియా, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలు కూడా ఇన్‌ఫ్లమేషన్‌తో సంబంధం కలిగి ఉంటాయి.

**చల్లని కంప్రెస్..**

ఈ పరిస్థితులు చర్మాన్ని ఎర్రగా, ఉబ్బుగా చేసి నిస్సత్తువగా కనిపించేలా చేస్తాయి. అలాగే ఇన్‌ఫ్లమేటరీ స్పందనల వల్ల కళ్ల చుట్టూ నీరు నిల్వ అవడంతో ముఖం అలసటగా కనిపిస్తుంది. ఇన్‌ఫ్లమేషన్ నుండి తక్షణ ఉపశమనం కోసం కొన్ని సులభమైన మార్గాలు ఉన్నాయి. చల్లని కంప్రెస్ ఉపయోగించడం వల్ల రక్తనాళాలు కుంచించుకుని వాపు తగ్గుతుంది. మంచులో ముంచిన వస్త్రం, చల్లని స్పూన్ లేదా చిల్ మాస్క్‌ను 10-15 నిమిషాలు పెట్టుకోవచ్చు. నిద్రపోతున్నప్పుడు తలను కొంచెం ఎత్తుగా ఉంచితే రాత్రివేళ ముఖంలో ద్రవం నిల్వ కాకుండా ఉంటుంది. అలాగే మృదువైన లింఫాటిక్ మసాజ్ చేయడం ద్వారా అదనపు ద్రవం బయటకు వెళ్లేందుకు సహాయపడుతుంది.


**యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలు..**

ఆహారం, జీవనశైలి మార్పులు కూడా ఇన్‌ఫ్లమేషన్ ను తగ్గించడంలో కీలకంగా పని చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఉన్న ఆహారం తీసుకోవడం మంచిది. పండ్లు, కూరగాయలు, నట్స్, గింజలు, చేపలు, సంపూర్ణ ధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలి. ప్రాసెస్ చేసిన ఆహారం, చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్స్ తగ్గించడం అవసరం. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగడం ద్వారా శరీరంలోని విషాలు బయటకు వెళ్లి చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మానసిక ఒత్తిడి కూడా ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచుతుంది. అందువల్ల ధ్యానం, యోగా, లోతైన శ్వాసాభ్యాసాలు వంటి పద్ధతులను పాటించడం ద్వారా ఒత్తిడిని నియంత్రించవచ్చు. ప్రతిరోజూ 7-9 గంటల నాణ్యమైన నిద్ర తీసుకోవడం శరీరానికి విశ్రాంతి ఇచ్చి ఇన్‌ఫ్లమేషన్ ను తగ్గించడంలో సహాయపడుతుంది.

**చర్మాన్ని రక్షించే ఉత్పత్తులు..**

అంతేకాకుండా చర్మ సంరక్షణలో కూడా జాగ్రత్తలు అవసరం. గట్టి సబ్బులు లేదా చర్మాన్ని ఇరిటేట్ చేసే ఉత్పత్తులు వాడకూడదు. అలోవెరా, కామొమైల్, గ్రీన్ టీ వంటి సాంత్వన కలిగించే పదార్థాలు ఉన్న ఉత్పత్తులను ఎంచుకోవాలి. అలాగే నియమిత వ్యాయామం చేయడం ద్వారా రక్తప్రసరణ మెరుగై శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. మద్యం, ధూమపానం వంటి అలవాట్లు చర్మానికి హానికరమైనవిగా మారుతాయి. వీటిని తగ్గించడం లేదా పూర్తిగా మానేయడం వల్ల చర్మం ఆరోగ్యంగా మారుతుంది. పసుపులో ఉండే కర్క్యుమిన్, ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ప్రోబయోటిక్స్ వంటి పదార్థాలు కూడా ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ మార్పులను పాటించడం ద్వారా శరీరంలో, ముఖంలో ఇన్‌ఫ్లమేషన్‌ను నియంత్రించి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అయితే సమస్యలు ఎక్కువకాలం కొనసాగితే వైద్యుడిని లేదా చర్మ నిపుణుడిని సంప్రదించడం మంచిది.

# పేగుల్లో మంచి బ్యాక్టీరియా కేవలం జీర్ణ వ్యవస్థకే కాదు, వీటికి కూడా అవసరమే..!



ఇప్పటికే చాలా మందికి ప్రోటీన్ తీసుకోవడం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఎక్కువ కాలరీలు తీసుకోవడం కండరాల పెరుగుదలకు ముఖ్యమని తెలుసు. అయితే, ఇటీవల జరిగిన ఒక అధ్యయనం కండరాల శక్తి, శారీరక పనితీరును ప్రభావితం చేసే మరో ముఖ్య అంశాన్ని గుర్తించింది. పేగుల్లో ఉండే ఒక ప్రత్యేకమైన మంచి బ్యాక్టీరియా కండరాల బలం పెంచడంలో నేరుగా సహాయపడుతుందని ఈ పరిశోధన వెల్లడించింది. ఇది గట్-మసిల్ యాక్సిస్ అనే కొత్త భావనకు బలమైన ఆధారాలను అందిస్తోంది. అంటే పేగులలోని సూక్ష్మజీవుల వాతావరణం కండరాల పనితీరును ప్రభావితం చేస్తుంది. గట్-మసిల్ యాక్సిస్ అనేది జీర్ణవ్యవస్థ (గ్యాస్ట్రోఇంటెస్టైనల్ ట్రాక్ట్), కండరాల మధ్య ఉండే ద్విముఖ సంబంధం. పేగుల ఆరోగ్యం కండరాల పరిమాణం, పనితీరును ప్రభావితం చేస్తుంది. అదే సమయంలో శారీరక వ్యాయామం కూడా పేగులలోని మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేందుకు దోహదపడుతుంది.

**పెరిగిన కండరాల పనితీరు..**

గట్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం రోసిబ్యూరియా ఇనులినివోరాన్స్ అనే మంచి బ్యాక్టీరియా కండరాల పనితీరుకు సహజ బూస్టర్‌లా పనిచేస్తుందని వెల్లడైంది. ఇది కేవలం ఆహారాన్ని జీర్ణం చేయడమే కాకుండా, కండరాలు నిర్మాణం అయ్యేందుకు, సమర్థవంతంగా పనిచేయడానికి సంకేతాలు పంపుతుంది. ఇక ఈ పరిశోధనల్లో కొన్ని ముఖ్యాంశాలను కూడా పరిశోధకులు గుర్తించారు. వృద్ధుల్లో ఈ బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారికి హ్యాండ్‌గ్రిప్ శక్తి దాదాపు 30 శాతం ఎక్కువగా కనిపించిందని గుర్తించారు. యువతలో ఈ బ్యాక్టీరియా శక్తి మాత్రమే కాకుండా స్టామినా పెరుగుదలతో కూడా సంబంధం కలిగి ఉంది. ఎలుకలపై చేసిన పరీక్షల్లో ఈ బ్యాక్టీరియా ఇచ్చిన గ్రూప్‌లో గ్రిప్ శక్తి 30 శాతం పెరిగింది. మనుషుల్లో కూడా ఈ బ్యాక్టీరియా అధికంగా ఉన్నవారికి లెగ్ ప్రెస్, బెంచ్ ప్రెస్ వంటి వ్యాయామాల్లో మెరుగైన ఫలితాలు కనిపించాయి.

**కండరాలకు శక్తిని ఇస్తుంది..**

ఇక ఈ బ్యాక్టీరియా శరీరంలో అమినో ఆమ్లాల వినియోగాన్ని మార్చుతుంది. ఇది కండరాలకు అవసరమైన శక్తి మార్గాలను యాక్టివేట్ చేసి, కండర కణాలు అధిక శక్తిని ఉత్పత్తి చేసుకునేలా సహాయపడుతుంది. సాధారణంగా చెప్పాలంటే ఇది కండరాలకు ఇంధనం అందించే విధానాన్ని మెరుగుపరుస్తుంది. పేగుల్లో లక్షల కోట్ల సూక్ష్మజీవులు (మైక్రోబయోమ్) ఉంటాయి. వీటిలో రోసిబ్యూరియా వంటి మంచి బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారు, వ్యాయామం తక్కువ చేసినా కూడా సహజంగా బలంగా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

**పేగుల ఆరోగ్యం మెరుగైతే..**

పేగుల ఆరోగ్యం మెరుగైతే కండరాల శక్తి కూడా మెరుగవుతుంది. అందుకే కొన్ని అలవాట్లు పాటించడం ద్వారా గట్ మసిల్ యాక్సిస్‌ను మెరుగుపరుచుకోవచ్చు. దీని కోసం ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఇది మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇది మైక్రోబయోమ్ వైవిధ్యాన్ని పెంచుతుంది. ప్రోబయోటిక్స్, ప్రీబయోటిక్స్ ఆహారంలో చేర్చాలి. ఇవి పేగుల సమతుల్యతను మెరుగుపరుస్తాయి. ఈ పరిశోధన ఒక ముఖ్యమైన విషయాన్ని చెబుతోంది. కండరాల పెరుగుదల కేవలం ప్రోటీన్ షేక్స్ లేదా బరువులు ఎత్తడంపైనే ఆధారపడదు. పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రోబయోటిక్స్ కూడా కండరాల బలం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# కడుపు ఉబ్బరం సమస్య అధికంగా ఉందా.. అయితే వీటిని తినండి..



బ్లోటింగ్ (కడుపు ఉబ్బరం) అనేది అత్యంత సాధారణ జీర్ణ సమస్యల్లో ఒకటి. భారీగా తిన్న తర్వాత, వేడి వాతావరణంలో లేదా ఒత్తిడి కారణంగా ఇది ఎప్పుడైనా వచ్చే అవకాశాలు ఉంటాయి. కడుపు నిండిన భావన, గట్టిగా అనిపించడం లేదా గ్యాస్ ఉండటం వలన రోజంతా అసౌకర్యంగా, అలసటగా అనిపిస్తుంది. సాధారణంగా ఇది పెద్ద సమస్య కాకపోయినా, రోజువారీ జీవనశైలిని ప్రభావితం చేస్తుంది. అయితే సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఈ సమస్యను సులభంగా నియంత్రించవచ్చు. ముఖ్యంగా కొన్ని పండ్లు, వాటిలో ఉన్న నీటి శాతం, ఫైబర్, జీర్ణ ఎంజైమ్స్ బ్లోటింగ్‌ను సహజంగా తగ్గించడంలో సహాయపడతాయి. బ్లోటింగ్‌ను తగ్గించే పండ్ల గురించి వైద్యులు వివరిస్తున్నారు.

**పైనాపిల్, అరటి పండ్లు..**

పైనాపిల్ పండు జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది ప్రోటీన్లను విభజించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా భారీగా లేదా ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకున్న తర్వాత ఇది జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. అలాగే జీర్ణనాళంలో వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. భోజనం తర్వాత కొద్దిగా తాజా అనాస ముక్కలు తింటే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. అలాగే అరటిపండు పొట్టకు మృదువుగా ఉండే పండు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది, ఇది శరీరంలోని సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తుంది. సోడియం ఎక్కువైతే నీరు నిల్వ అవడం వల్ల బ్లోటింగ్ పెరుగుతుంది. అరటిపండు ద్రవ సమతుల్యతను నియంత్రించి కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. అలాగే ఇది సులభంగా జీర్ణమవుతుంది.

**పుచ్చకాయ, ఆపిల్ పండ్లు..**

పుచ్చకాయలో నీటి శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. సరైన హైడ్రేషన్ జీర్ణక్రియకు చాలా అవసరం. ఇది సహజ మూత్రవిసర్జనను పెంచి అదనపు లవణాలను బయటకు పంపిస్తుంది. ముఖ్యంగా వేసవిలో బ్లోటింగ్‌ను తగ్గించడంలో పుచ్చకాయ ఉపయోగపడుతుంది. అదే విధంగా ఆపిల్ పండులో పెక్టిన్ అనే ద్రావణీయ ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. మలబద్ధకం బ్లోటింగ్‌కు ప్రధాన కారణం. అయితే ఆపిల్‌ను పరిమితంగా తినడం మంచిది, ఎందుకంటే ఎక్కువ ఫైబర్ తీసుకుంటే కొందరిలో గ్యాస్ సమస్య పెరుగుతుంది. కివి చిన్న పండు అయినా జీర్ణక్రియకు చాలా ఉపయోగకరం. ఇందులో యాక్టినిడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది ప్రోటీన్లను విభజించడంలో సహాయపడుతుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచి గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

# మీ శరీరం ఈ లక్షణాలను తెలియజేస్తుందా.. అయితే మీరు డీహైడ్రేషన్ బారిన పడ్డారని అర్థం..



రోజూ నీళ్లను ఎక్కువగా తాగాలని అందరికీ తెలుసు. అయినప్పటికీ రోజంతా చాలామంది తెలియకుండానే స్వల్పంగా డీహైడ్రేషన్ (దేహంలో నీరు తగ్గిపోవడం)తో ఉంటారు. ముఖ్యంగా దాహం ఎక్కువగా అనిపించని వారు లేదా పనుల్లో బిజీగా ఉండి నీరు తాగడం మర్చిపోయే వారికి ఇది సాధారణంగా జరుగుతుంది. డీహైడ్రేషన్ పెద్దగా కనిపించని సమస్యలా అనిపించినా, ఇది చిన్న చిన్న మార్గాల్లో శరీరంపై ప్రభావం చూపుతుంది. సరైన హైడ్రేషన్ ఉంటే పరిష్కరించగలిగే అనేక సమస్యలకు ఇది కారణమవుతుంది. డీహైడ్రేషన్ కు గురి అయినప్పుడు శరీరం కొన్ని లక్షణాలను తెలియజేస్తుంది. శరీరం డీహైడ్రేషన్‌ను సూచించే 5 ముఖ్య లక్షణాల గురించి వైద్యులు వివరిస్తున్నారు.

**మూత్రం రంగు, చర్మం స్థితి..**

మొదటగా మూత్రం రంగును గమనించడం చాలా ముఖ్యమైన సూచన. సాధారణంగా లైట్ యెల్లో లేదా దాదాపు పారదర్శకంగా ఉంటే శరీరంలో నీరు సరిపడేలా ఉన్నట్లు భావించాలి. అయితే గాఢమైన పసుపు రంగులో ఉంటే అది డీహైడ్రేషన్‌కు సంకేతం. ఎప్పుడూ గాఢంగా ఉంటే శరీరం నీటిని నిల్వ చేసేందుకు ప్రయత్నిస్తున్నదని అర్థం. రెండవది, కారణం లేకుండా తరచూ అలసటగా అనిపించడం కూడా నీటి కొరత వల్ల వస్తుంది. శరీరానికి సరిపడా ద్రవాలు అందకపోతే కణజాలాలు సరిగా పనిచేయవు. దీనివల్ల నీరసం, అలసట, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు ఎదురవుతాయి. మూడవ లక్షణంగా చర్మం, పెదవులు, నోరు ఎక్కువగా ఎండిపోవడం కనిపిస్తాయి. ముఖ్యంగా వేసవిలో కూడా చర్మం నిర్జీవంగా, పొడిగా అనిపిస్తే అది శరీరానికి నీరు తక్కువగా ఉందనే సంకేతం. నాలుగవది తరచూ తలనొప్పి రావడం. డీహైడ్రేషన్ వల్ల మెదడులోని ద్రవ సమతుల్యత కొంతమేరకు దెబ్బతింటుంది. ఇది తలనొప్పికి కారణమవుతుంది. అటువంటి సమయంలో వెంటనే మందులు తీసుకోవడం కంటే ముందుగా నీరు తాగడం మంచిది. ఐదవ లక్షణం తరచూ ఆకలి వేయడం. చాలా సందర్భాల్లో శరీరం దాహం, ఆకలిని వేరు చేయలేకపోతుంది. అందుకే త్వరగా ఆకలి వేస్తే, ముందుగా ఒక గ్లాస్ నీరు తాగి చూడటం ఉత్తమం.

# బక్రీద్ పండుగ... కండిషన్స్ అప్లై



**హైదరాబాద్ :** ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పండుగకు భాగ్యనగరం సిద్ధమవుతోంది. ఈ తరుణంలో నగరంలో శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడటం, పారిశుద్ధ్య నిర్వహణను క్రమబద్ధీకరించడం పోలీసు యంత్రాంగానికి, మున్సిపల్ అధికారులకు అత్యంత కీలకం. పండుగ సమయంలో పశువుల తరలింపు, ఖుర్బానీ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకు హైదరాబాద్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ జోన్ డీసీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా పశువులను కొనుగోలు చేసేటప్పుడు, వాటిని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించినప్పుడు పాటించాల్సిన రూల్స్ పోలీసులు స్పష్టం చేశారు. పశువులను కొనుగోలు చేసే సమయంలో అవి ఆరోగ్యంగా ఉన్నాయని ధ్రువీకరిస్తూ వెటర్నరీ డాక్టర్ల నుంచి సర్టిఫికెట్ తీసుకోవడం తప్పనిసరి చేశారు. ఈ సర్టిఫికెట్ లేకుండా పశువులను తరలించడం నేరంగా పరిగణిస్తారు. సరైన పర్మిషన్ లేకుండా పశువులను వాహనాల్లో తరలించవద్దని డీసీపీ రమణారెడ్డి హెచ్చరించారు. రవాణా సమయంలో అవసరమైన అన్ని పత్రాలను డ్రైవర్ వెంటనే ఉంచుకోవాలని సూచించారు. చిన్న వయసు ఉన్న దూడలను, లేదా అనారోగ్యంతో బాధపడుతున్న పశువులను వధకు తీసుకెళ్లడం చట్టరీత్యా నేరం. కేవలం వధకు అనుమతించిన, ఆరోగ్యకరమైన పశువులను మాత్రమే ఎంపిక చేసుకోవాలి. రోడ్డుపై పశువుల విక్రయాన్ని పోలీసులు పూర్తిగా నిషేధించారు. ప్రభుత్వం కేటాయించిన నిర్ణీత ప్రాంతాల్లో లేదా ప్రైవేటు స్థలాల్లో మాత్రమే విక్రయాలు జరుపుకోవాలి. దీని వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవచ్చు. చట్టబద్ధంగా అన్ని అనుమతులు ఉండి, సరైన పత్రాలతో పశువులను తరలిస్తున్నప్పుడు ఎవరైనా వ్యక్తులు, లేదా సమూహాలు అడ్డుకుంటే భయపడాల్సిన పని లేదని పోలీసులు భరోసా ఇచ్చారు. పశవులు తరలింపును ఎవరైనా అక్రమంగా అడ్డుకుంటే వెంటనే 100కు డయల్ చేయాలని డీసీపీ సూచించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, పత్రాలు సక్రమంగా ఉన్న వారికి పూర్తి రక్షణ కల్పిస్తామని అడిషనల్ డీసీపీ శ్రీకాంత్ స్పష్టం చేశారు. పండుగ తర్వాత పారిశుద్ధ్యం చాలా పెద్ద సవాల్‌గా మారుతోంది. దీనిని అధిగమించేందుకు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పోలీసులు ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. పశువుల వధ తర్వాత వచ్చే వ్యర్థాలను రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో వేయడం వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ?ందని అందుకే వ్యర్థాలను రోడ్లపై వేయడాన్ని నిషేధంచారు. వ్యర్థాలను పారేయకుండా వాటిని ప్రత్యేక కవర్లలో సేకరిం చాలి. ఇలా ఉంచిన వాటిని జీహెచ్ఎంసీ కేటాయించిన శానిటేషన్ వాహనాల్లో మాత్రమే వేయాలి. ఇందు కోసం జీహెచ్ఎంసీ ప్రత్యేక వాహనాలను, సిబ్బందిని అందుబాటులో ఉంచుంది. బక్రీద్ పండుగను పవిత్రమైన వాతావరణంలో ఇతరులకు ఇబ్బంది లేకుండా జరుపుకోవాలని పోలీస్ శాఖ కోరుతోంది. ప్రభుత్వ మార్గదర్శ కాలను పాటించడం ద్వారా పౌరులు బాధ్యతాయుతంగా పండుగను నిర్వహించుకోవచ్చు.

# వాహనాలను ఎప్పటికప్పుడు కండిషన్లో ఉంచుకోవాలి

**నారాయణపేట :** జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌ని పరేడ్ గ్రౌండ్లో జిల్లా పరిధిలో వినియోగంలో ఉన్న పెట్రోల్ కార్లు, డాఊూ వాహనాలను అదనపు ఎస్పీ (ఆంఖీ) ఎండి రియాజ్ ఉల్ హక్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల మెయింటెనెన్స్, వినియోగ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వాహనాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు వాహనాలు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా, సక్రమమైన కండిషన్లో ఉండేలా చూసుకోవాలని అన్నారు. వాహనాలకు సంబంధించిన చిన్న చిన్న లోపాలైమైన ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేయించాలని ఓూ, ఖీఎ విజయ్ భాస్కర్ మరియు సిబ్బందికి ఆదేశించారు. ప్రతి రోజూ వాహనాలను శుభ్రపరచడం, వాటర్ సర్వీసింగ్ చేయించడం, సమయానుకూలంగా ఆయిల్ మార్చడం వంటి నిర్వహణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రాత్రి సమయంలో నిర్వహించే పెట్రోలింగ్ మరింత సమర్థవంతంగా ఉండేలా అన్ని పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం తిరిగేలా చూడాలని, వాటికి ఉఖూ వ్యవస్థను అనుసంధానం చేసి ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని సూచించారు. పెట్రోలింగ్ సమయపాలన, కవరేజ్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అదేవిధంగా పోలీస్ వాహన డ్రైవర్లకు నిరంతర శిక్షణ కార్యక్రమాలు (వర్క్షాపులు) నిర్వహిస్తూ డ్రైవింగ్ నైపుణ్యాలు, ట్రాఫిక్ సైన్బోర్డులు, వాహన యాంత్రిక అంశాలపై అవగాహన పెంచాలని సూచించారు. డ్యూటీ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండి రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, విధుల్లో ఉన్నప్పుడు యూనిఫాం నిట్ టర్న్ అవుట్ పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓూ, ఖీఎ విజయ్ భాస్కర్, పోలీస్ వాహన డ్రైవర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు







# ఆర్టీసీ కార్మికులు శాంతియుత వాతావరణంలో సమ్మె నిర్వహించుకోవాలి

**ప్రజా అశాంతికి గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు**

**పోలీస్ కమిషనర్ వెల్లడి**

**కరీంనగర్ :** కరీంనగర్ లో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో చట్టాన్ని కాపాడటం పోలీస్ శాఖకు ప్రధాన ప్రాధాన్యతగా ఉందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. సమ్మెను ప్రజాస్వామ్యపరమైన హక్కుగా గౌరవిస్తున్నప్పటికీ , అది పూర్తిగా శాంతియుత వాతావరణం లోనే నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పేర్కొన్న ముఖ్య అంశాలు ఇలా ఉన్నాయి:సమ్మె కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవలు వినియోగించే ప్రజలు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ మరియు రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లోకి వచ్చినా, అలాగే ఆర్టీసీ డ్రైవర్లు తిరిగి డ్యూటీలో చేరినా, వారికి ఎటువంటి బెదిరింపులు లేకుండా పూర్తి స్థాయిలో పోలీస్ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.బస్సుల రాకపోకలు, డిపో ప్రాంతాలు,ముఖ్య కూడళ్లు, మరియు బస్టాండ్ పరిసరాల్లో అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, అధికారులపై దాడులకు పాల్పడినా, అలాంటి వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, వదంతులు వ్యాప్తి చేసిన వారిపైనా పర్యవేక్షణ కొనసాగుతోం దని , అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.సమ్మెలో పాల్గొనే కార్మికులు మరియు ప్రజలు పరస్పర గౌరవం పాటిస్తూ, ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.శాంతి భద్రతల విఘాతం కలగకుండా సమ్మె నిర్వహించుకోవాలని ఎక్కడనైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేటట్లు చర్యలు చేపడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు మరియు వారి ఉద్యోగం పరంగా శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారన్నారు .కరీంనగర్ ప్రజల శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ శాఖకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా, ఆర్టీసీ బస్సులు నడిపే డ్రైవర్లను బెదిరింపులకు గురిచేసినా వెంటనే కరీంనగర్ పోలీసు స్పెషల్ బ్రాంచి కంట్రోల్ రూమ్ నంబర్ 8712670713 కు కాల్స్ ద్వారా లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.



## పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు

## కాంగ్రెస్ పార్టీ కుట్రలకు చెంపపెట్టు

**రాజకీయ అవసరాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**హుస్నాబాద్ :** ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన స్టే బీఆర్ఎస్ పార్టీ నిజాయితీకి నిదర్శనం.రాజకీయ కక్షసాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తు రైతులను ఆగం చేసింది ఈ కాంగ్రెస్ పార్టీ.ఇప్పటికైనా రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేస్తు సాగునీటిని విడుదల చేయాలి.రెండున్నరేళ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్అది పీసీ ఘోష్ కమిషన్ కాదని, ముమ్మాటికీ పీసీసీ నివేదికని బీఆర్ఎస్ పార్టీ ముందు నుంచి చెబుతున్న మాట ఇవ్వాళ అక్షరాలా నిజమని తేలిపోయింది.భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దేశంలోని గౌరవ న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైంది.ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలకు బ్రేక్ పడినట్లయింది.ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మేడిగడ్డ బ్యారేజిలో స్వల్పంగా దెబ్బతిన్న రెండు పిల్లర్లను రిపేర్ చేసి, రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలి.గోదావరి జలాలను పక్క రాష్ట్రానికి దోచిపెట్టి, తెలంగాణలో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే కుతంత్రాలను ఇంకా కొనసాగించాలని చూస్తే రేవంత్ సర్కారును రైతులు ఉరికించి కొట్టే రోజులు తప్పవని హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది, రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుంది అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ ఘోర వైఫల్యం

**రోడ్డెక్కిన అన్నదాతలు**

**వారికి సంఘీభావం తెలిపిన భాజాపాకిసాన్ మోర్చా నాయకులు**

ఖమ్మం : తల్లాడ మండలంలో వరి ధాన్యం మొక్కజొన్నలు కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం, జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అన్నదాతలు ఈరోజు రోడ్డుపై బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. "ప్రతి గింజ కొనుగోలు చేస్తాం" అని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు రైతులను నడిరోడ్డుపై పడేసి చేతులు ఎత్తేసిన పరిస్థితి నెలకొంది. గత 20 రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పుకున్న ప్రభుత్వం, ఇంతవరకు ఒక్క గింజ కూడా కొనలేకపోవడం దాని అసమర్థతకు నిదర్శనం. గత 30 రోజులుగా రైతులు వరి కోతలు కోసి, ఎండబెట్టి, కొనుగోలు కేంద్రాల వద్ద రాశులుగా పోసి, ఎండవానల మధ్య రాత్రింబవళ్లు కాపలాగా పడుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు స్థానిక అధికారులకు వినతిపత్రాలు అందించినా, వారి నుంచి స్పందన లేకపోవడం రైతుల్లో ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఈ నేపథ్యంలో రైతులంతా కలిసి తల్లాడ రింగు రోడ్డులో బైఠాయించి తమ గళాన్ని వినిపించారు. ఈ నిరసనకు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా పూర్తిస్థాయి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చల్లా నాగులు, జిల్లా నాయకులు ఆపతి వెంకట రామారావు మాట్లాడుతూ రైతులను మోసం చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని తక్షణమే ధాన్యం మొక్కజొన్నలను కొనుగోలు ప్రారంభించాలని ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. "రైతుల చెమటకు విలువ ఇవ్వలేని ప్రభుత్వం ఉండటానికి అర్హత లేదు. రైతుల పక్షాన చివరి గింజ కొనేవరకు భాజపా కిసాన్ మోర్చా పోరాటం కొనసాగిస్తుంది" అని స్పష్టం చేశారు. రైతుల ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో స్థానిక తహసీల్దార్, పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని, ఈరోజు మధ్యాహ్నం నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు తాత్కాలికంగా నిరసన విరమించారు.

## నర్సంపేటలో విషాదం

## పెట్రోల్ పోసుకున్న డ్రైవర్

**వరంగల్ :** వరంగల్ జిల్లా నర్సంపేటలో విషాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న నర్సంపేట పట్టణానికి చెందిన శంకర్ గౌడ్ అనే డ్రైవర్ ఆత్మహత్య యత్నం చేశాడు. గత రెండు రోజులుగా డ్రైవర్ శంకర్ ఆర్టీసీ సమ్మెలో పాల్గొంటున్నాడు. అయితే, ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి సానుకూల స్పందన లేకపోవడంతో శంకర్ తీవ్ర మనస్థాపం చెందాడు. ఈ క్రమంలో ఆత్మహత్యాయత్నం చేశాడు. బస్టాండ్ ఆవరణలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్నాడు. గమనించిన తోటి సిబ్బంది, పోలీసులు వెంటనే అప్రమత్తం అయ్యారు. మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన శంకర్ ను ఆసుపత్రికి తరలించారు.ఆత్మహత్యాయత్నం చేసిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ ను వరంగల్ ఎంజీఎంకు తరలించారు ఆర్టీసీ కార్మికులు. అతడి పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషయం తెలుసుకుని ఆర్టీసీ కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో ఎంజీఎంకు చేరుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎంజీఎంకు వెళ్లి తీవ్రంగా గాయపడ్డ కార్మికుడిని పరామర్శించారు. అటు కలెక్టర్ సత్య శారద, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సైతం వరంగల్ ఎంజీఎంకు చేరుకున్నారు.తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉధృత రూపం దాల్చింది. డిమాండ్ల సాధన కోసం కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే ప్రధాన డిమాండ్ తో కార్మికులు ఆందోళన బాట పట్టారు. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని బస్సు డిపోల ఎదుట మహా ధర్నాకు యూనియన్లు పిలుపునిచ్చాయి. దీంతో పలు ఆర్టీసీ డిపోల దగ్గర ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయి. డిపోల నుంచి వస్తున్న బస్సులను ఆర్టీసీ కార్మికులు అడ్డుకున్నారు. అప్పటికే భారీగా మోహరించిన పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. అటు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రైవేట్ డ్రైవర్లతో బస్సులను నడిపిస్తున్నారు ఆర్టీసీ అధికారులు.కాగా, బస్సులు డిపోల నుంచి బయటకు రాకుండా ఆర్టీసీ కార్మికులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. కొన్ని చోట్ల పోలీసులు దగ్గరుండి బస్సులను రన్ చేస్తున్నారు. దీంతో పోలీసులు, ఆర్టీసీ కార్మికుల మధ్య వాగ్వాదం జరుగుతోంది. మరోవైపు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు భారీ బందోబస్తు మధ్య బస్సులను నడిపేందుకు ప్రయత్నిస్తున్నారు.

## బీఆర్ఎస్ నిజాయతీ నిరూపించుకుంది

**సంగారెడ్డి :** పటాన్ చేరు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ కాలేశ్వరం పై కడిగిన ముత్యముల బిఆర్ఎస్ పార్టీ నిజాయితీ నిరూపించుకున్నదని, కోర్టు చెప్పిన తీర్పుతో ఇది రుజువైందని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన కాళేశ్వరంపై అబద్ధపు ప్రస్తావన చేస్తూ వచ్చిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై అబద్ధపు ప్రచారం మానుకొని 420 హామీలు, ఆరు గ్యారంటీలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. పీసి ఘోష్ కమిటీని హైకోర్ట్ వ్యతిరేకించిందనీ, అది పీసి ఘోష్ కమిటీ కాదు పిసిసి కమిటీ అని ఎద్దేవా చేశారు. రైతులను రాజులను చేయాలనే ఉదేశ్యంతో కడితే రాజకీయ కుట్ర చేసి తప్పుదోవ పట్టించారని అన్నారు. ప్రాజెక్టులపై కక్షతో రైతు బంధు ను ఎగొట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ఇది ఎదురుకోలేని దెబ్బ అని అన్నారు. ఈ కమిటీ నీ వేసి డైవర్షన్ పాలిటిక్స్ చేసిందని, ప్రజలు అన్నీ ఆలోచిస్తున్నారనీ రాబోవు ప్రభుత్వం బిఆర్ఎస్ దే అని జగిత్యాల సభ రుజువు చేసిందన్నారు. ఈ తీర్పుతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జండా ఎగరవేస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, టౌన్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో రెండవ రోజు?

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రెండవ రోజు ఆర్టీసీ సమ్మెలో భాగంగా టీఎంయూ మాజీ అధ్యక్షుడు అశ్వథామ రెడ్డి ఆధ్వర్యంలో హయత్ నగర్ డిపో 1,2 ముందు ఆర్టీసీ కార్మికుల నిరసన తెలిపారు,తమ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పట్టుబడుతుండటంతో రవాణా వ్యవస్థపై దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 95% మంది కార్మికులు స్వచ్ఛందంగా విధులకు గైర్హాజరై సమ్మెలో పాల్గొంటున్నారని నేతలు తెలిపారు. వివిధ రూపాల్లో తమ నిరసనను వ్యక్తం చేస్తున్నామని, కార్మికులందరూ ఐక్యంగా ఉన్నారని వారు పేర్కొన్నారు.

## బిజినెస్

## స్టాక్ మార్కెట్లు పతనం.. 852 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్.. 205 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ




భారతీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు కూడా నష్టాలు చవిచూశాయి. గురువారం బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 852 పాయింట్లు, నిఫ్టీ 205 పాయింట్లు నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ 852.49 పాయింట్లు (1.09 శాతం) నష్టపోయి 77,664 వద్ద ముగిసింది. నిఫ్టీ 205.05 పాయింట్లు (0.84శాతం) నష్టపోయి 24,173.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ప్రారంభమైనప్పటి నుంచి మార్కెట్లు ఒత్తిడిలోనే కొనసాగాయి. నిఫ్టీ 24,202.35 పాయింట్లతో ప్రారంభంకాగా, ఇంట్రాడేలో 24,134.80 పాయింట్ల కనిష్టానికి చేరింది. ఇరాన్–అమెరికా మధ్య శాంతి చర్చల అంశంలో స్పష్టత లేకపోవడం, హార్ముజ్ దిగ్బంధనం, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరగడం వంటి అంశాలు మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ట్రెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్ స్టాక్స్ భారీగా నష్టపోయాయి. అదానీ పోర్ట్స్, బీఈఎల్, సన్ ఫార్మా, ఎల్‌అండ్‌టీ, భారతీ ఎయిర్‌టెల్ సంస్థలు లాభాలు పొందాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. బ్యారెల్ క్రూడాయిల్ ధర 103 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఔన్స్ బంగారం ధర 4688 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ మరింత పడిపోయింది. 94 మార్క్ దాటి 94.10 వద్ద కొనసాగుతోంది. బుధ, గురు వారాలు కలిపి సెన్సెక్స్ 1,600 పాయింట్లు (2 శాతం) నష్టపోయింది. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ షేర్లు భారీగా నష్టపోయాయి.

### ఇంటింటా ఇండక్షన్ స్టవ్.. ప్రభుత్వం కీలక ఆలోచన!

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలతో వంటగ్యాస్ సరఫరాపై నీలినీడలు కమ్ముకోవడంతో, దేశీయంగా ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించడంపై కేంద్రం దృష్టి సారించింది. ఇండక్షన్ స్టవ్‌ల తయారీ పెంపుతో పాటు ధరలు సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్టు సమాచారం. హార్ముజ్ జలసంధిని మూసివేయడంతో.. ఓడల రవాణాకు ఆటంకం ఏర్పడి గ్యాస్ సరఫరా తగ్గడం తెలిసిందే. దీంతో ప్రజలు తాత్కాలికంగా ఇండక్షన్ స్టవ్‌ల వైపు మొగ్గుచూపుతున్నారు.

కీలక మార్పులు..

ఇండక్షన్ స్టవ్‌ల తయారీలో వినియోగించే కీలక విడిభాగాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించాలని వాణిజ్య మంత్రిత్వ శాఖ భావిస్తోంది. అలాగే, ప్రస్తుతం ఉన్న 18% జీఎస్టీని 5%కి తగ్గించాలని సిఫారసు చేసింది.

మార్చి 25 నుంచి ఏప్రిల్ 21 మధ్య 467 సీఎన్‌జీ, బయో గ్యాస్ స్టేషన్ల ఏర్పాటుకు దరఖాస్తులు రాగా, వెంటనే పరిష్కరించారు. ఇందులో 157 స్టేషన్లకు తుది లైసెన్సులు సైతం మంజూరయ్యాయి.

## జియో హవా.. జాతీయ స్థాయిలో ఆధిపత్యం!

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ టెలికాం సర్కిల్‌లో ప్రధాన డిజిటల్ కనెక్టివిటీ ప్రొవైడర్‌గా రిలయన్స్ జియో తన స్థానాన్ని మరింత బలపరుచుకుంది. 2026 మార్చి నెలలో వైర్‌లెస్ అండ్ బ్రాడ్‌బ్యాండ్ విభాగాల్లో గణనీయమైన సబ్‌స్క్రైబర్ పెరుగుదలను నమోదు చేసింది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా విడుదల చేసిన తాజా డేటా ప్రకారం.. అత్యాధునిక బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించడంలో జియోకు సాటి లేకుండా ముందంజలో ఉంది. అంతే కాకుండా.. సంప్రదాయ మొబైల్ సేవల్లో కూడా వేగంగా ఎదుగుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో జియోలో అత్యంత ఆకర్షణీయమైన ప్రదర్శన హై-స్పీడ్ హోమ్ అండ్ ఎంటర్‌ప్రైజ్ బ్రాడ్‌బ్యాండ్ విస్తరణలో కనిపిస్తోంది. ఈ సర్కిల్‌లో వైర్‌లైన్ వృద్ధిని దాదాపు పూర్తిగా జియోనే సాధిస్తోంది. 2026 మార్చిలో జియో 31,000 కొత్త వైర్‌లైన్ కనెక్షన్లు సాధించి, మొత్తం ఫిక్స్‌డ్ లైన్ వినియోగదారుల సంఖ్యను 2.02 మిలియన్లకు పెంచింది. అదే సమయంలో భారతి ఎయిర్టెల్ కేవలం 7,648 కనెక్షన్లు మాత్రమే సాధించింది. వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ విభాగంలో కూడా జియో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. 5+ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ లో జియో అగ్రస్థానంలో ఉంది. ఒకే నెలలో 22,003 కొత్త 5+ ఫీఔా సబ్‌స్క్రైబర్లను జోడించి మొత్తం సంఖ్యను 7,33,617కు తీసుకెళ్లింది. దీనితో పోలిస్తే ఎయిర్టెల్ 6,103 మందిని మాత్రమే చేర్చి 3,26,398 వద్ద నిలిచింది. తన ప్రత్యేక సాంకేతిక సామర్థ్యాన్ని చూపిస్తూ, అన్‌లైసెన్స్ బ్యాండ్ రేడియో సేవలను అందిస్తున్న ఏకైక ఆపరేటర్‌గా కూడా జియో నిలుస్తోంది. ఈ విభాగంలో 18,991 కొత్త వినియోగదారులను చేర్చి మొత్తం సంఖ్యను 3,53,145కు పెంచింది. మొత్తం కలిపి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో జియోకు 1.08 మిలియన్లకు పైగా




ప్రత్యేక ఫీఔా కనెక్షన్లు ఉన్నాయి. ఇది ప్రాంతీయ డిజిటల్ మార్పుకు ప్రధాన శక్తిగా నిలుస్తోంది. సాంప్రదాయ వైర్‌లెస్ మొబైల్ విభాగంలో కూడా జియో బలమైన ప్రదర్శన కనబరిచింది. 2026 మార్చిలో 1,49,464 కొత్త మొబైల్ వినియోగదారులను జోడించి మొత్తం సంఖ్యను 32.22 మిలియన్లకు పెంచింది.

**జాతీయ స్థాయిలో ఆధిపత్యం**

ప్రాంతీయ విజయంతో పాటు.. జియో జాతీయ స్థాయిలో కూడా అగ్రగామిగా కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా వైర్డ్ మరియు వైర్‌లెస్ కలిపి 523.44 మిలియన్ల బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులతో జియో అతిపెద్ద సేవా ప్రదాతగా నిలిచింది. ఇది భారత బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌లో దాదాపు 49.11 శాతం వాటాను కలిగి ఉంది. వైర్‌లెస్ మొబైల్ విభాగంలో కూడా జియో దేశవ్యాప్తంగా 3.22 మిలియన్లకు పైగా కొత్త వినియోగదారులను చేర్చి మొత్తం సంఖ్యను 496.33 మిలియన్లకు పెంచింది. ఇది 39.21 శాతం మార్కెట్ వాటాతో ముందంజలో నిలిచింది. అదేవిధంగా ఫైబర్, ఫిక్స్‌డ్ లైన్ సేవల విస్తరణలో భాగంగా, మార్చి నెలలో దేశవ్యాప్తంగా అత్యధికంగా 1,88,698 వైర్‌లైన్ కనెక్షన్లను జియో జోడించింది.

## ఫాస్ట్‌ట్యాగ్ యాన్యువల్ పాస్‌లపై హెచ్చరిక

హైవేలపై రద్దీని, వాహనదారులు వేచి ఉండాల్సిన సమయాన్ని తగ్గించడానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా 'ఫాస్ట్‌ట్యాగ్'ను పరిచయం చేసింది. ఆ తరువాత యాన్యువల్ పాస్ తీసుకొచ్చారు. మోసగాళ్లు కూడా.. ఈ సేవలను అందిస్తున్న మోసపూరిత వెబ్‌సైట్‌లను సృష్టించారు. ఈ విషయాన్ని చీనాూ× వెల్లడిస్తూ.. ప్రయాణికులను హెచ్చరించింది. ఫాస్ట్‌ట్యాగ్ యాన్యువల్ పాస్‌లను విక్రయిస్తున్నట్లు చెప్పుకునే నకిలీ వెబ్‌సైట్‌లు, అనధికారిక లింక్‌ల పట్ల జాగ్రత్త వహించాలని ఎన్‌హెచ్ఏఐ వెల్లడించింది. ఈ పాస్‌లు కేవలం అధికారిక రాజమార్గయాత్ర యాప్ ద్వారా మాత్రమే లభిస్తాయి. ఈ పాస్‌లను విక్రయించే అధికారం ఇతర ఏ ప్లాట్‌ఫామ్‌లకు లేదు. ఇతర నకిలీ ప్లాట్‌ఫామ్‌లను నమ్మితే.. ఆర్థిక మోసానికి లేదా వ్యక్తిగత సమాచారం దుర్వినియోగానికి దారితీయవచ్చు. అప్రమత్తంగా ఉండండి. తెలియని లింక్‌లను నమ్మకూడదని ఎన్‌హెచ్ఏఐ ట్వీట్ ద్వారా వెల్లడించింది. ప్రజలను మోసం చేయడానికి మోసగాళ్లు అసలైన ఫీూఝ్ఘ్ర పోర్టల్‌లను పోలిన నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టిస్తున్నారు. అంతే కాకుండా




సెర్చ్ ఇంజన్ ఆప్టిమైజేషన్ వంటివి ఉపయోగించే వాటిని ముందు వరసలో కనిపించేలా చేస్తున్నారు. ఇలాంటి వెబ్‌సైట్‌లను ఓపెన్ చేస్తే.. మొబైల్ నంబర్లు, వెహికల్స్ రిజిస్ట్రేషన్ సమాచారం, చెల్లింపు వివరాలు వంటి సున్నితమైన వివరాలను నమోదు చేయమని కోరతారు. ఇంటర్‌ఫేస్ నిజమైనదిగా కనిపించినప్పటికీ.. ఆ చెల్లింపు మోసగాళ్ల నియంత్రణలో ఉన్న ఖాతాలకు వెళ్తుంది. కాబట్టి ఈ విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాల్సి ఉంటుందని చీనాూ× హెచ్చరించింది.

## మాత్రే పోయే.. మధ్వాల్ వచ్చే..


# చెన్నై పుంజుకునేనా..!

పంతొమ్మిదో సీజన్ ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన మాజీ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ స్క్వాడ్‌లో కీలక మార్పు చేసింది. మూడో స్థానంలో దంచేసిన 18 ఏళ్ల ఆయుశ్ మాత్రే గాయంతో టోర్నీకి దూరమవ్వడంతో అతడి స్థానంలో డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌ను తీసుకుంది. యువ పేసర్ ఆకాశ్ మధ్వాల్‌ను చెన్నై తమ స్క్వాడ్‌లోకి ఆహ్వానించింది. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎస్కే యాజమాన్యం వెల్లడించింది. ఐపీఎల్ 19వ సీజన్‌లో తడబడుతున్న చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్ యూనిట్‌ను పటిష్ఠం చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో కాలి కండరాల నొప్పితో మైదానం వీడి.. జట్టుకు దూరమైన ఆయుశ్ మాత్రే స్థానాన్ని ఆకాశ్ మధ్వాల్‌తో భర్తీ చేసింది. మాత్రే సైతం గాయపడిన వేళ.. అతడి బదులు పేస్ సంచలనమైన మధ్వాల్‌ను స్క్వాడ్‌లో చేర్చుకుంది సీఎస్కే. ఇప్పటి వరకూ ఐపీఎల్‌లో 17 మ్యాచ్‌ల అనుభవమున్న మధ్వాల్ 23 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్ అయిన ఈ స్పీడ్‌స్టర్2023 ఎలిమినేటర్‌లో 5/5తో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు.కుడి చేతివాటం పేసరైన మధ్వాల్‌కు సీఎస్కే రూ.30 లక్షలు చెల్లించనుంది. పద్దెనిమిదో సీజన్ వేలంలో రూ.1.20 కోట్లకు ఈ కుర్ర పేసర్‌ను రాజస్థాన్ రాయల్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే.

**రెండే రెండు విజయాలతో**

సీజన్ ఆరంభానికి ముందే నాథన్ ఎల్లిస్ దూరమవ్వగా.. ఈమధ్యే సీనియర్ ఖలీల్ అహ్మద్ గాయంతో వైదొలిగాడు.




దాంతో, చెన్నై బౌలింగ్ భారమంతా యువ పేసర్ అన్షుల్ కాంభోజ్ మోస్తున్నాడు. ఇప్పుడు మధ్వాల్ రాకతో గైక్వాడ్ సేన బౌలింగ్ దళం పటిష్టంగా కనిపిస్తోంది. స్పిన్ యూనిట్‌లో నూర్ అహ్మద్ అద్భుతంగా రాణిస్తున్నాడు. కానీ, బ్యాటింగ్ దళం వైఫల్యం చెన్నై విజయావకాశాల్ని దెబ్బతీస్తోంది. ఫలితంగా ఆడిన ఆరు మ్యాచుల్లో ఆ జట్టు రెండే రెండు విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడింది. గురువారం వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో చెన్నై తలపడనుంది. అట్టడుగు ఉన్న రెండు జట్లు విజయంతో ముందంజ వేయాలనే కసితో ఉన్నాయి.

### ఐపీఎల్‌లో ఆడేందుకు మిచెల్ స్టార్క్ వచ్చేస్తున్నాడు..

మే: ఐపీఎల్‌లో ఆడేందుకు ఆస్ట్రేలియా మేటి బౌలర్ మిచెల్ స్టార్క్ కు ఆ దేశ క్రికెటర్ బోర్డు క్లియరెన్స్ ఇచ్చింది. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో అతను త్వరలో కలవబోతున్నాడు. మే ఒకటో తేదీన రాజస్థాన్ రాయల్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో.. స్పీడ్‌స్టర్ మిచెల్ స్టార్క్ ఆడే అవకాశాలు ఉన్నాయి. మోచేయి, భుజం నొప్ప కారణంగా జనవరి నుంచి స్టార్క్ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన యాషెస్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్న విషయం తెలిసిందే. స్టార్క్ మళ్లీ తన పంజా విసరనున్నాడని, 2026 ఐపీఎల్ సీజన్‌లో అతను ఆర్‌ఆర్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడే ఛాన్సు ఉన్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. ఐపీఎల్‌లో ప్రారంభ మ్యాచ్‌లకు విదేశీ ఆటగాళ్లు




కొందరు దూరం కావడం వివాదాస్పదమైంది. అయితే తనకు గాయమైనట్లు స్టార్క్ ఇటీవల తన ఇన్‌స్టాలో పేర్కొన్నాడు. గత ఏడాది ఐపీఎల్‌లో ఢిల్లీ తరపున స్టార్క్ 11 మ్యాచ్‌లు ఆడి 14 వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటి వరకు ఢిల్లీ ఈ సీజన్‌లో పాయింట్ల పట్టికలో అయిదో స్థానంలో ఉన్నది. మూడు ఓటములు, మూడు గెలుపులు ఉన్నాయి. ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ కూడా ఐపీఎల్‌లో ఆడనున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు అతను త్వరలో తొలి మ్యాచ్ ఆడే ఛాన్సు ఉన్నది.

## స్పోర్ట్స్

### శ్రీలంక బోర్డుపై కేసు వెనక్కి.. ఆర్సీబీ పేసర్ నిర్ణయానికి కారణమిదే..!




ఐపీఎల్–19లో ఆడేందుకు అనుమతించని శ్రీలంక బోర్డును కోర్టుకు ఈడ్చిన పేసర్ నువాన్ తుషార మనసు మార్చుకున్నాడు. తమ దేశ బోర్డుపై పెట్టని కేసును అతడు వాపస్ తీసుకున్నాడు. ఐపీఎల్ కోసం తనకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వనుందుకు కోర్టును ఆశ్రయించిన తుషార గురువారం కేసు వెనక్కి తీసుకునట్టు ప్రకటించాడు. కొలంబో జిల్లా కోర్టు అతడి అభ్యర్థనను స్వీకరించింది. దాంతో, గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలిచిన కేసు ముగిసినట్టైంది. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో నువాన్ తుషార రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడాల్సి ఉంది. మినీ వేలంలో రూ.1.60 కోట్లకు అతడిని కొన్న ఆర్సీబీ తమ బౌలింగ్ అస్త్రం అవుతాడని భావించింది. కానీ, అనూహ్యంగా.. ఈ స్పీడ్‌స్టర్‌కు సొంత బోర్డైన శ్రీలంక క్రికెట్ నుంచి అనుమతి లభించలేదు. కొత్తగా ప్రవేశ పెట్టిన ఫిట్‌నెస్ టెస్టులో తుషార విఫలమయ్యాడు. ముఖ్యంగా 2 కిలోమీటర్ల పరుగులో ఈ పేసర్ తేలిపోయాడు. దాంతో, ఐపీఎల్ ఆడేందుకు అతడికి ఎన్‌ఓసీ లభించలేదు. తనకు ఎన్‌ఓసీ నిరాకరించిన బోర్డు సంగతి కోర్టులోనే తేల్చుకోవాలనుకున్నాడు తుషార. అందుకని కొలంబో జిల్లా కోర్టులో లంక బోర్డుపై కేసు వేశాడు. అయినా బోర్డు మాత్రం తాము నిర్దేశించిన ఫిట్‌నెస్ ప్రమాణాలు అందుకున్నవాళ్లకే ఎన్‌ఓసీ ఇచ్చామని కోర్టుకు విన్నవించింది. అయితే.. ఐపీఎల్ మొదలై నెల దగ్గరపడినందున.. కోర్టు కేసుతో లాభం లేదని తుషార భావించాడు. ఈమధ్యే సొంత బోర్డును కోర్డుకు ఈడ్చి తప్పు చేశానని భావించిన తుషార క్షమాపణలు చెప్పాడు. గత విచారణ సమయంలో అతడు కేసు వెనక్కి తీసుకోవాలని నిర్ణయించుకున్నట్టు తన న్యాయ బృందం ద్వారా కోర్టుకు తెలియజేశాడు. కొలంబో జిల్లా కోర్టు తుషార బృందం విజ్ఞప్తిని సంతోషంగా స్వీకరించింది. దాంతో.. లంక బోర్డుకు పెద్ద ఊరట లభించింది.



# డెకాయిట్ టీమ్ గుడ్ న్యూస్.. భారీగా టికెట్ ధరల తగ్గింపు

టాలీవుడ్ హీరో అడివి శేష్ హీరోగా వచ్చిన లేటేస్ట్ మూవీ డెకాయిట్. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ఏప్రిల్ 10న రిలీజైన ఈ మూవీ ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తోంది. మొదటిరోజు అడివి శేష్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ రూ. 15 కోట్లతో రికార్డ్ క్రియేట్ చేసిన ఈ మూవీ.. ఇప్పటికీ వసూళ్ల పరంగా ఫర్వాలేదనిపిస్తోంది. ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహించారు. తాజాగా డెకాయిట్ మూవీ టీమ్ గుడ్ న్యూస్ చెప్పింది. సినీ ప్రియులకు ఊరట కల్పించేలా టికెట్ ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని అడివి శేష్ ట్విటర్‌లో షేర్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టికెట్ ధరలు తగ్గించారు. ఏపీలోని సింగిల్ స్క్రీన్స్‌లో రూ.105, రూ.70గా ధరలు నిర్ణయించారు. తెలంగాణలోని సింగిల్ స్క్రీన్స్‌లో రూ.105, రూ.80, రూ.50గా ఖరారు చేశారు. టీజీలోని అన్ని మల్టీప్లెక్స్‌ల్లో మాత్రం రూ.150గా ఫిక్స్ చేశారు. తగ్గించిన ధరలు ఈనెల 24వ తేదీ నుంచి అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. కాగా.. గతంలో మేజర్ సినిమాకు కూడా ఇదే తరహాలో టికెట్ ధరలు తగ్గించారని ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో డెకాయిట్ మూవీని థియేటర్లలో చూడాలనుకున్నావారికి అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పారు. ఈ మూవీని సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ నిర్మించారు. ఈ చిత్రంలో ఠాకూర్, అనురాగ్ కశ్యప్, ప్రకాశ్ రాజ్, కామాక్షి భాస్కర్ల కీలక పాత్రల్లో నటించారు.



# నా వయస్సు మగాళ్లకే నా ప్రాధాన్యం.. ప్రియాంకా చోప్రాలా కుర్రాళ్లను ఇష్టపడను

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్‌గా పేరున్న రాఖీ సావంత్ ఓ ఇంటర్వ్యూలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే రెండు పెళ్లిళ్లు చేసుకుని, విడాకులు తీసుకున్న ఆమె.. మూడో పెళ్లి గురించి మాట్లాడుతూ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంకా చోప్రాపై సెటైర్లు వేసింది. ప్రియాంకా చోప్రా తనకంటే వయసులో చాలా చిన్నవాడైన నిక్ జోనాస్‌ను పెళ్లి చేసుకోవడాన్ని ఉద్దేశించి రాఖీ వ్యంగ్య వ్యాఖ్యలు చేసింది. నా వయస్సులో సగం వయస్సున్న కుర్రాళ్లను ఇష్టపడేందుకు తానేమీ ప్రియాంకా చోప్రాను కాదని రాఖీ సావత్ ఆమె వ్యక్తిగత జీవితం గురించి కామెంట్ చేసింది. ఆ వెంటనే ప్రియాంకా చోప్రా అందాన్ని పొగిడింది. ప్రియాంకా చోప్రా వయస్సు పెద్దగా కనిపించదని, ఆమె యువతిలా ఉంటుందని వ్యాఖ్యానించింది. చూడటానికి నిక్ జొనాస్ కంటే ప్రియాంకా చోప్రానే చిన్నదానిలా కనిపిస్తుందని పేర్కొన్నది. తన వెంట 16, 17, 18 ఏళ్ల వయస్సున్న కుర్రాళ్లు పడుతుంటారని, కానీ ఆ వయస్సు కుర్రాళ్లు తనకు నచ్చరని రాఖీ సావంత్ చెప్పింది. కుర్రాడిని బుట్టలో వేసుకొని పెళ్లి చేసుకోవడానికి నేనేమీ ప్రియాంకా చోప్రాని కాదని వ్యాఖ్యానించింది. తాను తన వయస్సు మగవాళ్లనే ఇష్టపడతానని చెప్పింది. కాగా రాఖీ సావంత్ కామెంట్స్ ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ప్రియాంక చోప్రా తన వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉన్నప్పటికీ.. ఆమెను రాఖీ వివాదంలోకి లాగడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

‘ది రాజాసాబ్’ షాక్ తర్వాత మారుతి స్పందన...

# నెగిటివిటీపై ఆసక్తికర వ్యాఖ్యలు, కొత్త సినిమాతో కంబ్యాక్‌కు రెడీ!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ది రాజా సాబ్ చిత్రం సంక్రాంతి కానుకగా విడుదలైంది. ఫాంటసీ హారర్ కామెడీ జానర్‌లో రూపొందిన ఈ సినిమా రిలీజ్‌కు ముందు మంచి హైప్ తెచ్చుకున్నప్పటికీ, విడుదల తర్వాత నెగిటివ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. ప్రారంభంలో మంచి ఓపెనింగ్స్ వచ్చినా, తర్వాత కలెక్షన్లు మరింత తగ్గి చివరికి డిజాస్టర్‌గా మారింది. ఈ నేపథ్యంలో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో మారుతిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పెద్ద స్టార్ ఇచ్చిన అవకాశాన్ని సరిగ్గా వినియోగించలేదంటూ ట్రోలింగ్ చేశారు. ఈ విమర్శలతో కొంతకాలం పాటు మారుతి సోషల్ మీడియాకు దూరంగా ఉండటమే కాకుండా, బయట కూడా పెద్దగా కనిపించలేదు. అయితే తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న మారుతి ఈ నెగిటివిటీపై స్పందించారు. “మన చుట్టూ ప్రతిరోజూ నెగిటివ్ కంటెంట్, నెగిటివ్ వ్యక్తులు ఉంటారు. అలాంటి పరిస్థితుల్లో పాజిటివ్‌గా ఆలోచించడం, సమాజాన్ని మంచి దిశగా చూడటం చాలా కష్టం” అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ‘ది రాజాసాబ్’తో టాప్ డైరెక్టర్ల జాబితాలోకి చేరుతారని భావించిన మారుతికి ఈ సినిమా ఫలితం పెద్ద దెబ్బే కొట్టింది. చిన్న, మధ్యస్థాయి హీరోలతో విజయాలు సాధించిన ఆయనకు ప్రభాస్‌తో పని చేసే అవకాశం ఒక పెద్ద బ్రేక్‌గా భావించారు. కానీ సినిమా ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో విమర్శలు పెరిగాయి. ఇదిలా ఉండగా, ఇటీవల శ్రీరామ నవమి సందర్భంగా మారుతి ఒక ప్రత్యేక పోస్ట్‌ను షేర్ చేశారు. “ప్రతి ప్రయాణం ఒక పాఠం” అంటూ ప్రారంభించిన ఆయన, తన తదుపరి సినిమా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు వెల్లడించారు. దేవుడి ఆశీస్సులతో స్క్రిప్ట్‌కు తుది మెరుగులు దిద్దుతున్నానని చెప్పారు. అలాగే తనకు ఎప్పటికప్పుడు మద్దతు ఇస్తున్న ప్రేక్షకులు, శ్రేయోభిలాషులు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. మారుతి షేర్ చేసిన ఫోటోలో కొత్త సినిమా స్క్రిప్ట్‌ను దేవుడి ముందు ఉంచి పూజ చేసినట్టు కనిపించడం విశేషం. దీంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి పెరిగింది. త్వరలోనే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# కుబేరుడితో రావణుడి యుద్ధం.. ‘రామాయణం’లో నితీష్ తివారీ మాస్టర్ ప్లాన్!



బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బడ్జెట్ చిత్రం ‘రామాయణం’ గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ-కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఎఖీశ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ స్పెక్టాకిల్ మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

# హిట్స్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల... వరుస ఫ్లాప్స్‌తో కెరీర్‌పై సందిగ్ధం..!



కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె... ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన ‘పెళ్లి సందడి’ సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా... ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం. రవితేజ సరసన నటించిన ‘ధమాకా’ సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. ‘పుష్ప 2’లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన ‘పరాశక్తి’ సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన ‘ఉస్తాద్ భగత్ సింగ్’లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా... సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com